షణ్ముఖ SHANMUKHAVELUGU APTEL/2023/89152

వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు తెలుగు దినపత్రిక

సంపుటి : 1 సంచిక : 333 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ గురువారం 30 జనవరి 2025 పేజీలు 8 : వెల 5/- ఒంగోలు

VOLUME : 01 ISSUE : 333 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Monday 21 October 2024 PAGES : 8 PRICE : 5/-



ఫిబ్రవరి 5న ఆప్ పోతుంది..

బీజేపీ వస్తుంది

- వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీదే విజయం
- ఢిల్లీ ప్రజలు ఇంటింటికి నల్లా నీళ్లు కావాలి
- ట్యాంకర్ మాఫియా నుంచి విముక్తి కల్పించాలని కోరుకుంటున్నారు
- అన్ని వర్గాలకు సంక్షేమ ఫలాలు అందించేలా మ్యానిఫెస్టో ఉన్నది
- ఢిల్లీలో ప్రధాని మోదీ ఎన్నికల ప్రచారం

త్వరలోనే...

పంచాయతీ ఎన్నికలు

- క్లారిటీ ఇచ్చిన సీఎం రేవంత్ రెడ్డి
- ఫిబ్రవరి 2 నాటికి రిపోర్టును సమర్పించనున్నట్లు తెలిపిన డెడికేటెడ్ కమిషన్ అధికారులు
- స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లపై నివేదిక సిద్ధం చేసిన కమిషన్
- నివేదిక అందిన తర్వాత జరగనున్న స్థానిక ఎన్నికలు
- రాష్ట్రవ్యాప్తంగా కోటి 16 లక్షల 14 వేల 349 నివాసాల్లో కుల గణన సర్వే

హైదరాబాద్

సమగ్ర కుల గణన సర్వే విశ్లేషణ కొలిక్కి వచ్చింది. ఫిబ్రవరి 2 నాటికి నివేదిక సమర్పించనున్నట్లు డెడికేటెడ్ కమిషన్ అధికారులు సీఎం రేవంత్ రెడ్డికి తెలిపారు. ముసాయిదా నివేదిక రెండు రోజుల్లో ఇవ్వనున్నట్లు వెల్లడించారు. బీసీ రిజర్వేషన్లపై డెడికేటెడ్ కమిషన్ నివేదిక అందిన తర్వాతే పంచాయతీ ఎన్నికలపై నిర్ణయం తీసుకోవాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈ లెక్కన పంచాయతీ ఎన్నికలు ఫిబ్రవరి నెలలో జరిగే అవకాశాలున్నాయి. ఈరోజు సమీక్ష నిర్వహించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డెడికేటెడ్ కమిషన్ నివేదిక అందిన తర్వాత మరోసారి సమావేశం కావాలని నిర్ణయించారు. డెడికేటెడ్ కమిషన్ నివేదిక వచ్చిన తర్వాత మంత్రివర్గ సమావేశం నిర్వహించి నిర్ణయం - మిగతా3లో

వారి కన్నీరు తుడవాలనే

రైతు రుణమాఫీ చేశాం

- పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో రైతుల ఇబ్బందులు చూశామన్న మంత్రి
- భూమికి, విత్తనానికి ఉన్న సంబంధమే రైతులకు, కాంగ్రెస్ పార్టీకి ఉన్నదన్న మంత్రి
- రైతు బాగుంటేనే దేశం బాగుంటుందని నమ్మే ప్రభుత్వమన్న మంత్రి

హైదరాబాద్

పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో రైతులు పడిన ఇబ్బందులను చూశామని, అందుకే వారి కన్నీరు తుడవాలనే ఉద్దేశంతో అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే రైతు రుణమాఫీ చేశామని తెలంగాణ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. - మిగతా3లో

వీఐపీలకు అధిక ప్రాధాన్యంవల్లే తొక్కిసలాట

- కుంభమేళాకు యూపీ ప్రభుత్వం అరకొర ఏర్పాట్లు చేసింది
- వరుస కట్టిన వీఐపీలకు అధిక ప్రాధాన్యం ఇస్తోంది
- కుంభమేళా ఏర్పాట్లపై ప్రభుత్వం సొంత డబ్బా కొట్టుకోవడం కూడా ఘటనకు మరో కారణం
- మహా కుంభమేళాలకు వీఐపీల రాకను అదుపు చేయాలని
- కాంగ్రెస్ పార్టీ జాతీయాధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే

కుంభమేళాలో అపశృతి

- అమృత స్నానం కోసం పోటెత్తిన భక్తులు..
- సెక్టార్-2లో తొక్కిసలాట
- కుంభమేళా తొక్కిసలాటలో 30 మంది మృతి
- సెక్టార్-2 ప్రాంతంలో ఓచోట బారికేడ్ తీసినప్పుడు భక్తులు ఒక్కసారిగా మందుకు తోసుకొచ్చారు..
- ఈ 45 రోజుల్లో ఏ రోజులు త్రివేణి సంగమంలో పుణ్య స్నానం ఆచరిస్తే సకల శుభాలు కలుగుతాయనేది భక్తుల విశ్వాసం

క్రిటికల్ మినరల్స్ రంగంలో స్వయంసమృద్ధి

- రూ.16,300 కోట్లతో నేషనల్ క్రిటికల్ మినరల్స్ మిషన్
- ఆత్మనిర్భర్ భారత్‌లో భాగంగా క్రిటికల్ మినరల్స్ రంగంలో స్వావలభనం సాధించడం, ఖనిజాల దిగుమతులపై ఆధారపడటం తగ్గించడం కేంద్రం లక్ష్యం
- ఈ రంగంలో ఎదురవుతున్న సవాళ్లను సమర్థవంతంగా అధిగమించేందుకు ప్రభుత్వం గత రెండేళ్లుగా పలు చర్యలు
- కేంద్ర సమాచార ప్రసార శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్

మోగిన నగారా!

- తెలుగు రాష్ట్రాల్లో ఎమ్మెల్సీ ఎన్నికలు.. షెడ్యూల్ ఇదే..
- తెలంగాణలో ఖాళీ కానున్న మూడు ఎమ్మెల్సీ స్థానాలకు తెలంగాణ ఎన్నికల సంఘం విడుదల
- ఒక గ్రాడ్యుయేట్, రెండు టీచర్స్ ఎమ్మెల్సీ స్థానాలకు ఫిబ్రవరి 27న ఎన్నికలు
- ఫిబ్రవరి 3 నుంచి 10 వరకూ నామినేషన్ల స్వీకరణ
- మార్చి 3న ఫలితాలు వెల్లడించనున్నట్లు ప్రకటన



హైదరాబాద్

తెలుగు రాష్ట్రాల్లో ఎమ్మెల్సీ ఎన్నికలకు నగారా మోగింది. రెండు రాష్ట్రాల్లో మొత్తం ఆరు స్థానాలకు ఎన్నికల షెడ్యూల్ విడుదలైంది. తెలంగాణలో ఖాళీ కానున్న మూడు ఎమ్మెల్సీ స్థానాలకు తెలంగాణ ఎన్నికల సంఘం విడుదల చేసింది. ఒక గ్రాడ్యుయేట్, రెండు టీచర్స్ ఎమ్మెల్సీ స్థానాలకు ఫిబ్రవరి 27న ఎన్నికలు నిర్వహించనున్నట్లు ఎన్నికల సంఘం తెలిపింది. వదూర్చి 3న ఫలితాలు వెల్లడించనున్నట్లు - మిగతా3లో

కుక్కలకు పందులకు కోతులకు ఆవాసాలు గా మేడిపల్లి ఆయుష్మాన్ భారత్ పల్లె దవాఖానా

పట్టింపు లేని ఆరోగ్యం శాఖ అధికారులు ప్రభుత్వం

షణ్ముఖ వెలుగు మేడిపల్లి మండలం ప్రతినిధి జనవరి 29 మేడిపల్లి మండల కేంద్రంలో నిర్మించిన ఆయుష్మాన్ భారత్ పల్లె దవాఖాన ఆరోగ్య మందిరాలు ఎన్ హెచ్ ఎం నిధులు 20 లక్షలతో ఏర్పాటు చేసినప్పటికీ సంబంధిత అధికారులు కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం కారణంగా పేద ప్రజలకు సేవలు అందించే ఆరోగ్య మందిరాలు శిలాఫలకాలకే పరిమితమయ్యాయి. గత బిఆర్ఎస్ ఎమ్మెల్యే శంకుస్థాపన చేయగా, ప్రస్తుత ఎమ్మెల్యే ప్రారంభించినప్పటికిని సదరు కాంట్రాక్టర్ అధికారులకు అప్పగించకపోవడంతో ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా ఆరోగ్య మందిరం కుక్కలకు పందులకు కోతులకు ఆవాసాలుగా మారాయి. వైద్యం కొరకు ప్రజలు దూరంగా ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లడం ఇబ్బందికరంగా ఉండడంతో ఆరోగ్య మందిరాలను వినియోగంలోకి తీసుకురావాలని ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, ఎంపీ బండి సంజయ్ కుమార్ ను మండల ప్రజలు కోరుతున్నారు



కుంభమేళాలో అపశృతి

ప్రయాగ్‌రాజ్: కుంభమేళాలో అపశృతి చోటుచేసుకున్నది. మౌనా అమావాస్య సందర్భంగా అమృత స్నానంలో పాల్గొనేందుకు లక్షల సంఖ్యలో భక్తులు త్రివేణి సంగమంకు చేరుకున్నారు. అయితే ఇవాళ తెల్లవారుజామున 3 గంటల సమయంలో అక్కడ తొక్కిసలాట జరిగింది. ఆ తొక్కిసలాటలో 14 మంది మృతిచెందారు. మరో 50 మందికిపైగా గాయపడినట్లు తెలుస్తోంది. ప్రయాగ్‌రాజ్‌లోని స్వరూపరాణి ఆస్పత్రికి మృతదేహాలను తరలించారు. మహాకుంభమేళాలో రెండో అమృత్‌స్నానం (షాహీస్నాన్) ప్రారంభమైంది. మౌని అమావాస్య కావడంతో ప్రయాగ్‌రాజ్‌కు పెద్ద ఎత్తున భక్తజనం తరలివచ్చింది.. తెల్లవారుజాము నుంచే త్రివేణి సంగమంలో భక్తుల పుణ్యస్నానాలు కొనసాగుతున్నాయి.. కాగా.. అమృత స్నానం కోసం జనం ఒక్కసారిగా ఎగబడటంతో తొక్కిసలాట చోటుచేసుకుంది.. 40 మందికిపైగా గాయాలైనట్లు అధికారులు తెలిపారు. గాయాలైన వారిని సెక్టార్-2 ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.. మాఘమాస మౌని అమావాస్య మహిమాన్వితమైన శుభదినం కావడంతో ఇవాళ పుణ్యస్నానాలకు కోట్లాది మంది వస్తారని అంచనా వేశారు.. దానికి తగినట్లు ఏర్పాటు చేశారు.. అయితే.. తొక్కిసలాట ఘటనతో అఖండ పరిషత్ కమిటీ కీలక నిర్ణయం తీసుకుంది. అమృత స్నానాలు రద్దు చేసుకున్నట్లు అఖండ పరిషత్ కమిటీ ప్రకటించింది.. తెల్లవారుజాము నుంచే లక్షలాది మంది పుణ్యస్నానాలు ఆచరిస్తుననారు.. లక్షలాది భక్తులతో ప్రయాగ్‌రాజ్ పరిసరాలు నిండిపోయాయి..

కాగా, మౌనీ అమావాస్య కావడంతో ఇవాళ తెల్లవారుజామున రెండున్నర తర్వాత నుంచి భక్తుల్ని ఘాట్‌లోకి అనుమతి ఇచ్చారు. సెక్టార్-2 ప్రాంతంలో ఓచోట బారీకేడ్ తీసినప్పుడు భక్తులు ఒక్కసారిగా మందుకు తోసుకొచ్చారు.. ఆ సమయంలోనే తొక్కిసలాట చోటుచేసుకుందని.. గాయపడ్డ వారిని వెంటనే ఆస్పత్రులకు తరలించినట్లు అధికారులు తెలిపారు. కాగా.. ఈ విషయం తెలిసిన వెంటనే యూపీ సీఎం యోగితో ప్రధాని మోదీ మాట్లాడారు.. అత్యవసరంగా చేపట్టాల్సిన సహాయ చర్యలపై సమీక్ష చేశారు. ఎలాంటి పొరపాట్లు జరగకుండా.. పకడ్బంధీగా చర్యలు తీసుకోవాలని సూచించారు.

ఎంతో పుణ్యం..

ఈ నెల 13న మొదలైన మహాకుంభమేళ వచ్చే నెల 26 వరకు కొనసాగుతోంది. విభుడు, దేవాదిదేవతలు దివి నుంచి దిగి వచ్చే అమృత కాలమే మహా కుంభమేళ. ఈ 45 రోజుల్లో ఏ రోజులు త్రివేణి సంగమంలో పుణ్య స్నానం ఆచరిస్తే సకల శుభాలు కలుగుతాయనేది భక్తుల విశ్వాసం. అందుకే భువి నలుచెరుగుల నుంచి సాధుసంతులు, అఘోరాలు, మాన్యులు, సామాన్యులు ప్రయాగ్ రాజ్‌కు పోటెత్తుతున్నారు. మౌని అమావాస్య రోజున మహాకుంభ మేళలో స్నానమాచరించడమే ఎంతో పుణ్యం. ఇక మాఘ మాస మౌని అమావాస్య కలిసొచ్చిన వేళ.. గంగా స్నానం చేస్తే మరెంతో పుణ్యం. దానాలు చేస్తే జన్మ ధన్యం అనేది భక్తుల విశ్వాసం.. మౌని అమావాస్య ధ్యానానికి జ్ఞానానికి చిహ్నం. ఆరోజు మౌనంగా వుంటూ ..పరమేశ్వుడిని ధ్యానిస్తూ పవిత్ర గంగా స్నానంచేసి పితృదేవుళ్లకు నీరాజనాలు అర్పిస్తారు. తద్వారా పూర్వీకులకు సద్గతులు కలగడం సహా అందరికీ సకల శుభాలు కలుగుతాయంటారు పండితులు. మహాకుంభమేళానే ఎంతో మహిమాన్వితం. ఇక ఈసారి మౌని అమావాస్య కలిసిరావడం మరెంతో శుభప్రదం కావడంతో ఇవాళ ఒక్కరోజే కోట్లాది మంది భక్తులు పుణ్య స్నానాలు ఆచరించనున్నారు.

కుంభమేళా తొక్కిసలాటకు పది కారణాలు..

పవిత్ర మహా కుంభమేళాలో జరిగిన తొక్కిసలాట కారణంగా పదుల సంఖ్యలో భక్తులు మృతి చెందారు. మరికొందరికి గాయాలయ్యాయి. మౌని అమవాస్య కావడంతో బుధవారం కోట్లాది మంది భక్తులు వస్తారని ముందే అంచనా వేశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటామని, అన్ని రకాల ఏర్పాట్లు చేస్తున్నామని ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం ప్రకటిస్తూవచ్చింది. కానీ బుధవారం తెల్లవారుజామున తొక్కిసలాట కారణంగా పదుల సంఖ్యలో భక్తులు చనిపోయారు. మహా కుంభమేళ ప్రాంగణంలో ఏమి జరుగుతుందో కాసేపు ఎవరికి అర్థం కాలేదు. అసలు కుంభమేళాలో తొక్కిసలాటకు గల పది కారణాలు ఏమిటో తెలుసుకుందాం..

1) మౌని అమవాస్య కావడంతో పది కోట్ల మందికిపైగా భక్తులు వస్తారని తెలిసినప్పటికీ అనుకున్నస్థాయిలో ఏర్పాట్లు చేయడకపోవడాన్ని ఒక కారణంగా చెబుతున్నారు.

2) క్యూలైన్లను సక్రమంగా ఏర్పాటు చేయకపోవడంతో తొక్కిసలాట జరిగిందని కొందరు భక్తులు అభిప్రాయపడుతున్నారు

3)వెలుతురు సరిగ్గా లేకపోవడం, చీకటిగా ఉండటం కారణంగా తొక్కిసలాట జరిగిందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

4) చెత్త వేయడానికి ఏర్పాటు చేసిన ఇనుప డెస్ట్‌బిన్లు తెల్లవారుజామున కనిపించకపోవడంతో వాటిని తన్ని చాలామంది కింద పడిపోయారని, దీంతో కింద పడినవాళ్ల మీద నుంచి నడుచుకుంటూ వెళ్లడంతో తొక్కిసలాట జరిగిందని ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు.

5)భద్రతా ఏర్పాట్ల విషయంలో ప్రభుత్వం విఫలమైందనే ఆరోపణలను ప్రతిపక్ష పార్టీలు చేస్తున్నాయి.

6) సామాన్య భక్తులతో పాటు వీఐపీ భక్తుల తాకిడి అధికంగా ఉండటం తొక్కిసలాటకు ఒక కారణంగా చెబుతున్నారు.

7)క్యూలైన్లు ఏర్పాటుచేసి భక్తులను బ్యాచ్‌లవారీ స్నానాలకు అనుమతిస్తే రద్దీలో తొక్కిసలాటకు అవకాశం లేకుండా ఉండేదనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

8) అధిక రద్దీతో పాటు భక్తులు ముందుకు కదలకపోవడంతో తోపులాట జరిగిందని మరికొందరు చెబుతున్నారు

9) విపరీతమైన రద్దీతో స్నానాలకు ఎటు వెళ్లాలో తెలియని అయోమయ పరిస్థితులే తోపులాటకు కారణమనే వాదన వినిపిస్తోంది

10) పుణ్య స్నానాలకోసం వచ్చే భక్తులకు సరైన మార్గదర్శకత్వం లేకపోవడమూ తొక్కిసలాటకు కారణమనే అబిప్రాయాన్ని కొందరు భక్తులు వ్యక్తం చేస్తున్నారు.

ఏది ఏమైనా మహభా కుంభమేళాలో తొక్కిసలాటకు కారణం ఏమిటనేదానిపై పోలీసులు విచారణలో మరిన్ని విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశాలు లేకపోలేదు. ప్రస్తుత అనుభవాన్ని దృష్టిలో పెట్టుకుని భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాల్సిన అవసరం ప్రభుత్వంపై ఎంతైనా ఉందనే అభిప్రాయాన్ని భక్తులు వ్యక్తం చేస్తున్నారు.

'ఫిబ్రవరి 5న ఆప్ పోతుంది.. బీజేపీ వస్తుంది'

న్యూఢిల్లీ: 'యమునా జలాల యుద్ధం' ముదురుతోంది. ఢిల్లీకి సరఫరా చేసే నీటిలో బీజేపీ "విషం" కలపడం ద్వారా ప్రజలను హతమార్చాలని చూస్తోందని ఆప్ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ చేసిన వ్యాఖ్యలపై ప్రధాన నరేంద్ర మోదీ మండిపడ్డారు. హర్యానాలోని బీజేపీ ప్రభుత్వం ప్రధానమంత్రి తాగే నీటిలో విషం కలపగలదా? అని ప్రశ్నించారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఘోండా శాసనసభ నియోజకవర్గంలో జరిగిన సభలో ప్రధాని బుధవారంనాడు మాట్లాడుతూ, యమునా జలాల ప్రక్షాళనలో ఆప్ విఫలమైనందునే హేయమైన ఆరోపణలు చేస్తోందన్నారు.

ప్రధాని నరేంద్రమోదీ ఢిల్లీలో అసెంబ్లీ ఎన్నికల ప్రచారం మొదలుపెట్టారు. బుధవారం ఘోండా నియోజకవర్గంలో బీజేపీ శ్రేణులు ఏర్పాటు చేసిన సభలో ప్రధాని ప్రసంగించారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీదే విజయమని చెప్పారు. ఫిబ్రవరి 5న ఢిల్లీలో ఆప్ సర్కారు పోయి, బీజేపీ సర్కారు వస్తుందని జోస్యం చెప్పారు. ఈ మాట తాను మాత్రమే చెప్పడం లేదని యావత్ ఢిల్లీ ప్రజలంతా అదే అంటున్నారని అన్నారు. ఢిల్లీ ప్రజలు ఇంటింటికి నల్లా నీళ్లు కావాలని, ట్యాంకర్ మాఫియా నుంచి విముక్తి కల్పించాలని కోరుకుంటున్నారని ప్రధాని చెప్పారు. గత 11 ఏళ్లుగా అధికారంలో ఉన్న ఆమ్‌ఆద్మీ పార్టీ వారి ఆశలను నెరవేర్చడంలో విఫలమైందని విమర్శించారు. ఆప్ అబద్ధపు హామీలను ఇప్పుడు ఢిల్లీ ప్రజలు నమ్మే పరిస్థితి లేదని, వారంతా డబుల్ ఇంజిన్ ప్రభుత్వాన్ని కోరుకుంటున్నారని ఈ సభకు హాజరైన జన సంఖ్యే చెబుతోందని అన్నారు. ఢిల్లీ బీజేపీ విడుదల చేసిన మ్యానిఫెస్టోను ప్రధాని మెచ్చుకున్నారు. అన్ని వర్గాలకు సంక్షేమ ఫలాలు అందించేలా మ్యానిఫెస్టో ఉన్నదని అన్నారు.

నేను తాగుతున్న నీళ్లు కూడా అవే... ఆప్‌పై మోదీ నిప్పులు

"యమున పేరుతో ఓట్లడిగారు. ఇప్పుడు నిస్సిగ్గుగా మాట్లాడుతున్నారు. ఢిల్లీని నీళ్లు అడుక్కునేలా చేశారు. రాజకీయ ప్రయోజనాల కోసం పాపాలకు పాల్పడుతున్నారు. చరిత్ర ఎన్నటికీ వాళ్లను క్షమించదు. ఢిల్లీ ఎప్పటికీ క్షమించదు. బీజేపీ మాత్రం ప్రజలకు స్వచ్ఛమైన జలాలను అందిస్తుంది" అని మోదీ అన్నారు. ఆప్ ప్రభుత్వం చేసిన నిందారోపణలను హర్యానా ప్రభుత్వం మరిచిపోదని ప్రధాని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తప్పదనే భయంతోనే ఆప్ నోటికి వచ్చిన అబద్ధాలు చెబుతోందని ఆక్షేపించారు. హర్యానా ప్రజలు ఢిల్లీలో నివసించడం లేదా? అప్పుడు ఢిల్లీ జలాలను ఎలా విషమయం చేస్తుంది? ప్రధాని కూడా ఈ జలాలే తాగుతున్నారు.. అని మోదీ పేర్కొన్నారు.

21వ శతాబ్దంలో ఢిల్లీని కాంగ్రెస్ పార్టీ 14 ఏళ్లు, ఆప్ 11 ఏళ్లు పాలించాయని.. అయినా ఢిల్లీ ప్రజల బతుకుల్లో చెప్పుకోదగ్గ మార్పులు రాలేదని ప్రధాని మోదీ విమర్శించారు. నిత్యం ట్రాఫిక్ జామ్‌లు, పేలవమైన మౌలిక సదుపాయాలు, డ్రైనేజీ వ్యవస్థ, కాలుష్యం, మురుగునీరు తదితర సమస్యలు ఢిల్లీ ప్రజలను వేధిస్తున్నాయని అన్నారు. కాగా దాదాపు 27 ఏళ్లుగా ఢిల్లీలో అధికారానికి దూరమైన బీజేపీ.. ఈసారి కచ్చితంగా అధికారంలోకి రావాలని పట్టుదలగా ఉన్నది. అదే సమయంలో కాంగ్రెస్ కూడా పూర్వవైభవాన్ని సంతరించుకునేందుకు ప్రయత్నిస్తోంది. మళ్లీ అధికారం తమదేనని ఆప్ కూడా ధీమాతో ఉంది.

ఐదు గ్యారంటీలతో కాంగ్రెస్ మేనిఫెస్టో

కుల గణన, పూర్వాంచలీలకు మంత్రిత్వ శాఖ..
ఢిల్లీ ఎన్నికలకు కాంగ్రెస్ మేనిఫెస్టో
వంద ఇందిరమ్మ క్యాంటీన్ల ఏర్పాటు ద్వారా రూ.5కే భోజనం అందిస్తాం

న్యూఢిల్లీ: దేశ రాజధాని ఢిల్లీలో జరుగనున్న అసెంబ్లీ ఎన్నికల కోసం కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో విడుదల చేసింది. కుల గణన, పూర్వాంచలీలకు మంత్రిత్వ శాఖ, ప్రతి మహిళకు నెలకు రూ.2,500, 300 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రూ.500కే గ్యాస్ సిలిండర్ వంటి హామీలను అందులో ప్రకటించింది. 22 అంశాలుగా విభజించిన హామీల మేనిఫెస్టోను ఢిల్లీ కాంగ్రెస్ అధ్యక్షుడు దేవేందర్ యాదవ్ బుధవారం విడుదల చేశారు. కాంగ్రెస్ కమ్యూనికేషన్ల ఇంచార్జ్ జైరామ్ రమేష్, ఇతర నేతలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. కాగా, రూ.25 లక్షల వరకు ఉచిత ఆరోగ్య బీమా, ఉచిత రేషన్ వంటి హామీలను ఈ మేనిఫెస్టోలో పొందుపర్చారు. విద్యావంతులైన నిరుద్యోగ యువతకు నెలకు రూ.8,500 చొప్పున ఏడాది పాటు ఆర్థిక సహాయాన్ని కూడా ప్రకటించారు. వంద ఇందిరమ్మ క్యాంటీన్ల ఏర్పాటు ద్వారా రూ.5కే భోజనం అందిస్తామని పేర్కొన్నారు. మరోవైపు ఢిల్లీలో కాలుష్యం, కలుషిత యమునా నదీ సమస్యల పరిష్కారాన్ని ఆ మేనిఫెస్టోలో ప్రస్తావించారు. కేంద్రంలోని బీజేపీ, ఢిల్లీలో అధికారంలో ఉన్న ఆప్ ఈ సమస్యల పరిష్కారంలో విఫల మైనట్లు ఒంటరిగా పోటీ చేస్తున్న కాంగ్రెస్ ఆరోపించింది.

కాగా, ఫిబ్రవరి 5న ఢిల్లీలో పోలింగ్ జరుగనున్నది. ఫిబ్రవరి 8న కౌంటింగ్ నిర్వహించి ఫలితాలు ప్రకటిస్తారు.

ఇతర రాష్ట్రాల్లో ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ గౌరవించింది.మరియు ఢిల్లీలో కూడా అదే చేస్తుంది అని ఆయన నొక్కి చెప్పారు. 500 రూపాయల సబ్సిడీతో కూడిన ఎల్‌పిజి సిలిండర్‌లు మరియు కుటుంబాలకు ఉచిత రేషన్ కిట్, ఇందులో 2 కిలోల చక్కెర, 1 కిలో వంట నూనె, 6 కిలోల పప్పులు మరియు 250 గ్రాముల టీ ఆకులను కూడా కాంగ్రెస్ హామీ ఇచ్చింది.25 లక్షల వరకు ఉచిత ఆరోగ్య బీమా కవరేజీకి మరియు అర్హులైన కుటుంబాలకు ఉచిత రేషన్ కిట్‌ల పంపిణీకి కాంగ్రెస్ హామీ ఇచ్చింది. 22 ఫోకస్ ఏరియాల చుట్టూ రూపొం దించబడిన మేనిఫెస్టోను ఢిల్లీ కాంగ్రెస్ అధ్యక్షుడు దేవేందర్ యాదవ్, కాంగ్రెస్ కమ్యూనికేషన్స్ ఇన్‌ఛార్జ్ జైరాం రమేష్‌తో కలిసి ప్రారంభించారు. ఢిల్లీలోని మొత్తం 70 అసెంబ్లీ స్థానాలకు ఎన్నికలు ఒకే దశలో ఫిబ్రవరి 5న జరుగుతాయి ఓట్ల లెక్కింపు మరియు ఫలితాలు ఫిబ్రవరి 26న జరగనున్నాయి.

క్రిటికల్ మినరల్స్ రంగంలో స్వయంసమృద్ధి

న్యూఢిల్లీ: క్రిటికల్ మినరల్స్ రంగంలో స్వయంసమృద్ధి లక్ష్యంగా నేషనల్ క్రిటికల్ మినరల్ మిషన్‌కు కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. రూ.16,300 కోట్ల వ్యయంతో ఈ మిషన్ అమలు చేయాలని నిర్ణయించింది. ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన క్యేంద్ర క్యాబినెట్ ఆర్థిక వ్యవహారాల కమిటీ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నట్టు కేంద్ర సమాచార ప్రసార శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ బుధవారంనాడు మీడియాతో మాట్లాడుతూ తెలిపారు. ఆత్మనిర్భర్ భారత్‌లో భాగంగా క్రిటికల్ మినరల్స్ రంగంలో స్వావలభనం సాధించడం, ఖనిజాల దిగుమతులపై ఆధారపడటం తగ్గించడం కేంద్రం లక్ష్యమన్నారు. ఈ రంగంలో ఎదురవుతున్న సవాళ్లను సమర్ధవంతంగా అధిగమించేందుకు ప్రభుత్వం గత రెండేళ్లుగా పలు చర్యలు తీసుకుందన్నారు. ఈ రంగంలో స్వావలంభన సాధించాలనే విజన్‌కు అనుగుణంగా 2024-25 బడ్జెట్‌లో క్రిటికల్ మినరల్ మిషన్ ఏర్పాటును ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటించారని గుర్తు చేశారు. అరుదైన ఖనిజ వనరులు ఉన్న దేశాలతో వాణిజ్యాన్ని మెరుగుపరచుకోవడం, దేశీయంగా ఖనిజ నిల్వల అభివద్ధికి దేశంలోని ప్రభుత్వ రంగ సంస్థలు, ప్రైవేటీ కంపెనీలను నేషనల్ క్రిటికల్ మినరల్ మిషన్ ప్రోత్సిహిస్తుందని మంత్రి చెప్పారు.

మరో 5 ఏళ్లలో 100 ప్రయోగాలు? ఎందుకు వీలుకాదన్న ఇస్రో చీఫ్

శ్రీహరికోట: జీఎస్ఎల్వీ ఎఫ్-15 రాకెట్ ద్వారా ఇవాళ ఇస్రో నావిగేషన్ శాటిలైట్‌ను నింగిలోకి పంపింది. దీంతో వందో ప్రయోగ మైలురాయిని ఇస్రో అందుకున్నది. వంద రాకెట్ ప్రయోగాలను చేపట్టేందుకు ఇస్రోకు 46 ఏళ్లు పట్టింది. అయితే డబుల్ సెంచరీ మాత్రం మరో అయిదేళ్లలోనే పూర్తి కానున్నట్లు ఇస్రో పేర్కొన్నది. రానున్న అయిదేళ్లలో మరో 100 ప్రయోగాలు చేపట్టేందుకు ఇస్రో సిద్ధంగా ఉన్నట్లు చైర్మెన్ వీ నారాయణన్(%ఎ చ్ఖీఖీఖుఖుఅ%) తెలిపారు. జీఎస్ఎల్వీ ఎఫ్-15 ఎన్వీఎస్-02 నావిగేషన్ శాటిలైట్ ప్రయోగంతో.. వంద మిషన్ల మైలురాయిని ఇస్రో చేరుకున్నది. ఈ నేపథ్యంలో ఇస్రో చైర్మెన్ మాట్లాడుతూ.. మరో అయిదేళ్లలో 200 మార్క్‌ను అందుకోనున్నట్లు ఆయన విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. రాబోయే అయిదేళ్లలో వంద ప్రయోగాలు చేపట్టవచ్చా అని వేసిన ప్రశ్నకు ఆయన సమాధానం ఇచ్చారు. మీరు సరైన ప్రశ్నే అడిగారని, అది సాధ్యమే అని ఇస్రో చైర్మెన్ వీ నారాయణన్ తెలిపారు.

గడిచిన 46 ఏళ్లలో.. 548 శాటిలైట్లను కక్ష్యలోకి పంపింది ఇస్రో. దీనితో పాటు 120 టన్నుల పేలోడ్ పంపించింది. దీంట్లో 433 విదేశీ శాటిలైట్లకు చెందిన 23 టన్నుల పేలోడ్ కూడా ఉన్నట్లు ఇస్రో చీఫ్ తెలిపారు. నాసాతో సాగుతున్న సహకారంపై ఆయన మాట్లాడుతూ.. త్వరలో నిసార్ మిషన్ చేపట్టనున్నట్లు వెల్లడించారు. ఎన్జీఎల్వీ ప్రాజెక్టు కూడా ఉన్నట్లు ఆయన చెప్పారు. సింథటిక్ అపర్చర్ రేడార్ శాటిలైట్ మిషన్ ప్రయోగంలో రెండు రేడార్లు ఉంటాయి. ఎల్ బ్యాండ్ రేడార్‌ను ఇస్రో, ఎస్ బ్యాండ్ రేడాను నాసా జేపీఎల్ అభివృద్ధి చేయనున్నాయి. బెంగుళూరులోని యూఆర్ రావు శాటిలైట్ సెంటర్‌లో దీన్ని డెవలప్ చేస్తున్నారు. ప్రస్తుతం భారత్‌కు నాలుగు రకాల నావిగేషన్ శాటిలైట్లు అందుబాటులో ఉన్నాయని, ఇవాళ జరిగిన ప్రయోగం అయిదోది అని, మరో మూడింటికి ఆమోదం వచ్చిందన్నారు. మరో అయిదారు నెలల్లో నావిగేషన్ శాటిలైట్‌ను ప్రయోగించనున్నట్లు ఇస్రో చైర్మెన్ నారాయణన్ తెలిపారు. తమిళనాడులోని కులశేఖరపట్టణం నుంచి చేపట్టబోయే రాకెట్ ప్రయోగాల గురించి మాట్లాడుతూ.. అక్కడ బిల్డింగ్ నిర్మాణాలు పూర్తి కావడానికి మరో రెండేళ్లు పడుతుందన్నారు. నిర్మాణాలు పూర్తి అయిన తర్వాత అక్కడి నుంచి కూడా ప్రయోగాలు చేపట్టనున్నట్లు ఇస్రో చీఫ్ వెల్లడించారు. నెక్స్ట్ జనరేషన్ లాంచ్ వెహికిల్స్(ఎన్‌జీఎల్వీ)ను ప్రయోగించేందుకు నిర్మాణం చేపట్టాలని కేంద్రం నుంచి ఇస్రోకు అనుమతులు వచ్చినట్లు నారాయణన్ తెలిపారు. ఎన్జీఎల్వీ రాకెట్లు భూకక్ష్యలోకి 20 టన్నుల పేలోడ్ మోసుకెళ్లగలవు. జియోస్టేషనరీ ఆర్బిట్‌లోకి 10 టన్నుల బరువు మోసుకెళ్తాయి. ఇలాంటి రాకెట్లకు ఎక్కువ డిమాండ్ ఉన్నట్లు చెప్పారు. ఎన్జీఎల్వీ రాకెట్లను శ్రీహరికోటలో నిర్మిస్తున్న మూడవ లాంచ్ ప్యాడ్ నుంచి ప్రయోగించనున్నట్లు తెలిపారు. చంద్రయాన్ 4, 5 మిషన్ల కోసం ఎన్జీఎల్వీ రాకెట్లను వాడనున్నట్లు చెప్పారు. గగన్‌యాన్1 మిషన్ కోసం ప్రస్తుతం ప్రిపరేషన్ జోరుగా సాగుతున్నట్లు ఇస్రో చీఫ్ తెలిపారు.

వీఐపీలకు అధిక ప్రాధాన్యంవల్లే తొక్కిసలాట

మహా కుంభమేళాలో తొక్కిలాట చోటుచేసుకుని మరణించిన ఘటనపై కాంగ్రెస్ పార్టీ జాతీయాధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే స్పందించారు. కుంభమేళాకు యూపీ ప్రభుత్వం అరకొర ఏర్పాట్లు చేసిందని, వరుస కట్టిన వీఐపీలకు అధిక ప్రాధాన్యం ఇస్తోందని, దాంతో సామాన్యులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఇవే తొక్కిసలాటకు ప్రధాన కారణమని ఆయన ఆరోపించారు. అంతేగాక కుంభమేళా ఏర్పాట్లపై ప్రభుత్వం సొంత డబ్బా కొట్టుకోవడం కూడా ఘటనకు మరో కారణంగా చెప్పుకోవచ్చని విశ్లేషించారు. మహా కుంభమేళాలోని తీర్థరాజ్ సంగం తీరంలో తొక్కిసలాట జరిగి 14 మంది ప్రాణాలు కోల్పోవడం, పలువురు గాయాలపాలు కావడం బాధకరమైన విషయమని, ఆ వార్త గుండెలను పిండేసిందని ఖర్గే అన్నారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. కోట్ల రూపాయలు ఖర్చు చేసి కూడా ఏర్పాట్లు సరిగా చేయకపోవడం తీవ్రంగా ఖండించదగిన విషయం. మహా కుంభమేళాలకు వీఐపీల రాకను అదుపు చేయాలని ఖర్గే సూచించారు. ఇలాంటి దుర్ఘటనలు మళ్లీ జరగకుండా ఉండాలంటే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇప్పటికైనా మేల్కొని ఏర్పాట్లను మెరుగుపర్చాలన్నారు. బాధితులకు కాంగ్రెస్ పార్టీ తరఫున అవసరమైన సహాయ, సహకారాలు అందిస్తామని చెప్పారు. మౌనీ అమావాస్య సందర్భంగా సంగం ఘాట్‌లలో పుణ్యస్నానాలకు భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారని, అదే తొక్కిసలాటకు కారణమైందని యూపీ సీఎం యోగీ ఆదిత్యనాథ్ చెప్పారు.

జూన్ నాటికి నర్మెట
ఆయిల్ పామ్ ఫ్యాక్టరీని సిద్ధం చేయాలి

– మంత్రి తుమ్మల

సచివాలయంలో ఆయిల్ ఫెడ్ అధికారులతో మంత్రి తుమ్మల ఆయిల్ ఫెడ్ చైర్మన్ జంగా రాఘవ రెడ్డి సమీక్ష

షణ్ముఖ వెలుగు హైదరాబాద్ సర్కిల్ ప్రతినిధి జనవరి 29: సచివాలయంలో ఆయిల్ ఫెడ్ అధికారులతో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఆయిల్ ఫెడ్ చైర్మన్ జంగా రాఘవ రెడ్డితో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆయిల్ ఫెడ్ ఆధ్వర్యంలో నడుస్తున్న పనుల పురోగతిపై మంత్రి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ.. నంగునూరు మండలం నర్మెటలో నిర్మిస్తున్న పామాయిల్ ఫ్యాక్టరీ పనులను త్వరితగతిన పూర్తి చేసి సిద్ధిపేట, ఉమ్మడి వరంగల్ జిల్లా ఆయిల్ ఫాం రైతులకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. శివరాం పల్లిలో మెఘా ఆయిల్ ఫ్యాకింగ్ స్టేషన్ ను జూన్ చివరి వరకు నిర్మాణం పూర్తి చేసి ఆయిల్ ఫెడ్ ఉత్పత్తులను మార్కెట్లోకి తీసుకురావాలన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని కల్లూరి గూడెంలో ఆయిల్ ఫాం ప్రాసెసింగ్ మిల్ నిర్మాణం పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, రవాణ కోసం రోడ్ల నిర్మాణం పూర్తి చేసి ఆయిల్ ఫాం రైతులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని అధికారులను మంత్రి ఆదేశించారు.

జోగులాంబ గద్వాల జిల్లాలో జూన్ వరకు ఆయిల్ ఫాం ప్రాసెసింగ్ మిల్ పునరుద్ధరణ పనులను వెంటనే చేపట్టాలన్నారు. ఆయిల్ ఫెడ్ కార్పోరేషన్ లో ఉద్యోగ ఖాళీలను వెంటనే భర్తీ చేసేందుకు చర్యలు తీసుకోవాలని మంత్రి తుమ్మల ఆదేశించారు. సమీక్షా సమావేశం లో వ్యవసాయ చీఫ్ సెక్రటరీ రాఘునందన్ రావు, ఆయిల్ ఫెడ్ ఎండి. యాస్మీన్ బాషా, ఆయిల్ ఫెడ్ అధికారులు జనరల్ మేనేజర్ సుధాకర్ రెడ్డి, ప్రాజెక్ట్స్ మేనేజర్ శ్రీకాంత్ రెడ్డి, హెచ్.ఆర్ మేనెజర్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

రియాద్ లో గ్లోబల్ లేబర్ మార్కెట్ సదస్సు

హాజరైన కుంతియా, భీం రెడ్డి, చేతన

షణ్ముఖ వెలుగు స్టేట్ బ్యూరో రాము అల్లాడి హైదరాబాదు జనవరి 29: సౌదీ అరేబియా రాజధాని రియాద్ లో రెండు రోజుల పాటు నిర్వహిస్తున్న గ్లోబల్ లేబర్ మార్కెట్ సదస్సు బుధవారం ప్రారంభం అయింది. 45 దేశాల కార్మిక మంత్రులు, అంతర్జాతీయ సంస్థల ప్రతినిధులు, 200 మంది వక్తలు, 100 కు పైగా దేశాల నుంచి 5 వేలకు పైగా ప్రతినిధులు పాల్గొన్నారు. ఇండియన్ నేషనల్ ట్రేడ్ యూనియన్ కాంగ్రేస్ (ఐఎన్టీయూసీ) జాతీయ ఉపాధ్యక్షులు, మాజీ ఎంపీ రామచంద్ర కుంతియా, తెలంగాణకు చెందిన వలస కార్మిక నాయకుడు మంద భీం రెడ్డి, రియాద్ లో నివసిస్తున్న ఆంధ్ర ప్రదేశ్ కు చెందిన సామాజిక సేవకురాలు చేతన జగదీష్గారి ఈ సదస్సులో పాల్గొన్నారు. ఈ సదస్సులో ప్రభుత్వ, ప్రైవేట్ రంగం, అంతర్జాతీయ కార్మిక సంస్థ (ఐఎల్ఓ) ప్రతినిధుల మధ్య సమావేశాలు జరుగుతాయి. ప్రపంచ బ్యాంకు, ఐక్యరాజ్యసమితి అభివృద్ధి కార్యక్రమ ఆర్థిక సంస్థ సహకారంతో 50కి పైగా ప్రత్యేక చర్చలు జరుగుతాయి. కీలకమైన లేబర్ మార్కెట్ సవాళ్లను పరిష్కరించడం, వినూత్న పరిష్కారాలు, ఉత్తమ పద్ధతులు (బెస్ట్ ప్రాక్టీసెస్), ప్రపంచ అనుభవాలను ప్రదర్శించడంపై ఈ

సదస్సు దృష్టి సారిస్తుంది. దేశాలు, సంస్థల మధ్య ఒప్పందాలు జరుగుతాయి. ఈ సందర్భంగా మంద భీంరెడ్డి మాట్లాడుతూ వేగవంతమైన మార్పులకు అనుగుణంగా స్థిరమైన నైపుణ్యాలను అభివృద్ధి చేయడం, యువత ఎదుర్కొంటున్న



సవాళ్లను పరిశీలించడం, వారి పూర్తి సామర్థ్యాన్ని ఉపయోగించాలనే ప్రపంచ స్థాయి లక్ష్యాలకు అనుగుణంగా తెలంగాణ ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి కృషి చేస్తున్న విషయం గుర్తుకు వస్తున్నదని అన్నారు.

రేపాక (డి) గ్రామంలో రాష్ట్ర స్థాయి కబడ్డీ క్రీడోత్సవాలు

రాష్ట్రస్థాయి కబడ్డీ క్రీడోత్సవాలను విజయవంతం చేయాలి

ముక్కామల శ్రీకాంత్ యాదవ్

షణ్ముఖ వెలుగు అడ్డ గూడూరు మండల ప్రతినిధి జనవరి 29: యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డ గూడూరు మండల పరిధిలోని రేపాక (డి) గ్రామంలో ఫిబ్రవరి 1నుంచి 3వ తేదీ వరకు రేపాక(డి) యువజన కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న తెలంగాణ రాష్ట్ర స్థాయి కబడ్డీ క్రీడోత్సవాల్లో పెద్ద ఎత్తున క్రీడాకారులు పాల్గొని ఈ క్రీడలను విజయవంతం చేయాలని క్రీడల కార్య నిర్వాహక కమిటీ అధ్యక్షులు ముక్కామల శ్రీకాంత్ యాదవ్ అన్నారు. ఇట్టి క్రీడలకు హాజరవుతున్న క్రీడాకారులకు భోజన వసతి మరియు క్రీడాకారులకు వసతి గృహం సౌకర్యం కలదు. ఈ క్రీడల్లో విజేతలకు బహుమతులు మొదటి బహుమతి 40,116 రెండో బహుమతి 30,116 మూడవ బహుమతి 25,116 నాలుగో బహుమతి 20,116 ఐదవ బహుమతి 15,116 ఆరవ బహుమతి 10,116 రూపాయల ప్రైజ్ మనీ ఇవ్వనున్నట్లు తెలిపారు. క్రీడోత్సవాల్లో పాల్గొననున్న క్రీడాకారులు సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్ లు 9676841956 (శ్రీకాంత్), 9618800838 (పరుశరాములు), 9705530224 (లక్ష్మణ్), 9010317473 (మహేష్)లకు ఫోన్ చేసి పూర్తి వివరాలు తెలుసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు చిప్పలపల్లి పరుశరాములు, యూత్ కాంగ్రెస్ తుంగతుర్తి నియోజకవర్గ ప్రధానకార్యదర్శి చిప్పలపల్లి మహేష్, కమిటీ సభ్యులు ముక్కముల మహేష్, గొలుసులు ఉమేష్, సుంకే రవి, శీలం సంపత్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

కొండాపూర్ లో
కాంగ్రెస్ నాయకులకు పాలాభిషేకం..

షణ్ముఖ వెలుగు మేడిపల్లి మండలం ప్రతినిధి జనవరి 29: ప్రభుత్వ విప్ వేములవాడ, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆదేశాల మేరకు మేడిపల్లి మండలంలోని కొండాపూర్ విలాయతాబాద్ మధ్యలో బ్రిడ్జి మరియు కొండాపూర్ నుండి ఒడ్యాడు వరకు రోడ్డు ను ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కృషితో మంజూరు అయిన సందర్భంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పంచాయితీ రాజ్ శాఖ మంత్రి సీతక్క రాష్ట్ర రవాణా శాఖ బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ చిత్ర పటాలకు పాలాభిషేకం చేశారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ కొండాపూర్, విలాయతాబాద్, కాచారం, వెంకట్రావు పేట, రాగొజీపేట, ఒడ్యాడు గ్రామాల ప్రజలకు ఈ బ్రిడ్జి సరిగ్గా లేకపోవడం వల్ల వర్షాకాలం వస్తే ఈ ప్రాంత ప్రజలు మేడిపల్లి మండల కేంద్రానికి ప్రయాణించడానికి చాలా ఇబ్బంది ఉండేదని కావున బ్రిడ్జి మరియు రోడ్డుకు 7 కోట్ల నిధులు మంజూరు చేసినందుకు ఈ ప్రాంత ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో మేడి పల్లి,భీమారం మండలాల అధ్యక్షులు ఏనుగు రమేష్ రెడ్డి, సింగిరెడ్డి నరేష్ రెడ్డి, మార్కెట్ కమిటీ చెర్మెన్ మాదం వినోద్, వైస్ చైర్మన్ మిట్టపల్లి రాజారెడ్డి మరియు మల్లేశం, నర్సయ్య, కొమురయ్య, జలంధర్, స్వామి గౌడ్, వినయ్, శ్రీనాథ్, దామోదర్, నాగరాజ్, లాజర్, ఆనంద్, ఇజ్రాయిల్, ప్రేమ్, ప్రశాంత్, గంగాధర్, సంజీవ్, సయ్యద్, పెద్దులు, శంకర్, రాజేష్, గంగారెడ్డి, సుమలత, గంగాధర్, మారుతి, శ్రీనివాస్, రాజేందర్, అజయ్, గణేష్, అరుణ్, అన్ని విభాగాల అధ్యక్షులు, యువకులు, ముఖ్య కార్యకర్తలు కొండాపూర్ గ్రామ ప్రజలు మరియు ఆయా గ్రామల రైతులు ప్రజలు తదిరులు పాల్గొన్నారు

ముగిసిన కబడ్డీ క్రీడోత్సవాలు

కబడ్డీ విజేతలకు బహుమతుల ప్రధానం

షణ్ముఖ వెలుగు అడ్డ గూడూరు మండలం ప్రతినిధి జనవరి 29: అడ్డ గూడూరు మండల కేంద్రంలో జడ్పీహెచ్ఎస్ హైస్కూల్ మైదానంలో క్రీస్తుశేషులు కత్తుల లింగరాజు జ్ఞాపకార్థంగా 2016- 2017 ఎస్ఎస్సి బ్యాచ్ ఆధ్వర్యంలో కబడ్డీ పోటీలు నిర్వహించారు. ఈ కబడ్డీ టోర్నమెంట్ లో 25 జట్లు తలపడగా మొదటి బహుమతిగా రాజపేట జట్టుకు 20,000 ఇరువై వేల రూపాయల రెండవ బహుమతిగా తుమ్మల పెన్ పహాడ్ జట్టుకు 15,000 , మూడో బహుమతిగా నూతనకల్ జట్టుకు 10,000 నాలుగవ బహుమతిగా అడ్డ గూడూరు జట్టుకు 8000 ఐదవ బహుమతిగా అడ్డ గూడూరు కమిటీ జట్టుకు 5000 వేల రూపాయల ప్రైజ్ మనీ ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రైజ్ మనీ దాతలు క్రీస్తు శేషులు కత్తుల లింగరాజు కుటుంబ సభ్యులు, ఆసర్ల బీరప్ప, కడారి రమేష్ , పూలపల్లి సోమిరెడ్డి , వరిగడ్డి లోకేష్ , చిన్న మధు, నిమ్మల మహేష్ గౌడ్,బైరెడ్డి సందీప్ రెడ్డి, కమిటీ నిర్వాహకులు క్రీడాకారులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

కీసర ఎస్సై ను మర్యాద పూర్వకంగా కలిసిన భారాస రాష్ట్ర నాయకులు- గొల్లూరి అంజయ్య

షణ్ముఖ వెలుగు కాప్రా సర్కిల్ ప్రతినిధి జనవరి 29: భారాస నాయకులు మాజీ కార్పొరేటర్ గొల్లూరి అంజయ్య కీసర పోలీస్ స్టేషన్ లో సబ్ ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వహిస్తున్న వెంకటనారాయణ ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు

అనంతరం వారు మాట్లాడుతూ గతంలో తాను విద్యార్థిగా న్యాయ కళాశాలలో చదువుతున్న తరుణంలో వెంకటనారాయణ న్యాయ కళాశాలలో గురువుగా ఉన్న జ్ఞాపకాలను గుర్తు చేసుకొని ఆనందపడ్డారు వెంకటనారాయణ ఏ వృత్తిలో ఉన్నా ఆ వృత్తికి వన్నె తెస్తారని మరియు అంతే కాకుండా సమాజ అభివృద్ధికి కృషి చేస్తారని ఇట్లాంటి వ్యక్తి సమాజానికి చాలా అవసరమని వెంకట్ నారాయణ నిండు నూరేళ్లు ఆరోగ్యంగా సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నట్లు వారు తెలిపారు.

ఎక్సైజ్ అధికారి సైదులు కు మోకు దెబ్బ ఘన సన్మానం

షణ్ముఖ వెలుగు ఆలేరు ప్రతినిధి జనవరి 29: ఎక్సైజ్ జిల్లా సూపరింటెండెంట్ సైదులు ను గౌడ జన హక్కుల పోరాట సమితి (మోకుదెబ్బ) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కోఆర్డినేటర్ ములుగురి యాకయ్య గౌడ్ యాదాద్రి జిల్లా అధ్యక్షులు గుల్లపల్లి వెంకటేష్ గౌడ్ బండి సత్యనారాయణ గౌడ్ కోశాధికారి కోల శ్రీశైలం గౌడ్ శారాజిపేట గౌడ సంఘం అధ్యక్షులు దూడల లక్ష్మణ్ గౌడ్ మాజీ అధ్యక్షులు దూడల సిద్ధయ్య గౌడ్ మాజీ అధ్యక్షులు దూడల బిక్షపతి గౌడ్ ప్రధాన కార్యదర్శి దూడల వీరస్వామి గౌడ్ మాజీ ఉపాధ్యక్షులు మొరిగాడి ఉప్పలయ్య గౌడ్ దూడల రాజశేఖర్ గౌడ్ దూడల వెంకన్న గౌడ్ దూడల శ్రీధర్ గౌడ్ దూడల సంతోష్ గౌడ్ దూడల వేణు గౌడ్ మొరిగాడి శీను గౌడ్ దూడల వేణు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్ప ఆలయంలో దివిజ ఫౌండేషన్ అన్నదానం

షణ్ముఖ వెలుగు ఆలేరు ప్రతినిధి జనవరి 29: యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ హరిహరి పుత్ర అయ్యప్ప స్వామి ఆలయ ప్రాంగణంలో అమావాస్య పురస్కరించుకొని దివిజ ఫౌండేషన్ చైర్మన్ పటేల్ వంశీ రెడ్డి బుధవారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ నిర్మాణ కమిటీ అధ్యక్షుడు మొరిగాడి వెంకటేష్ మాట్లాడుతూ ప్రతి బుధవారం అన్నదాన కార్యక్రమం ఉంటుందని తెలిపారు. భక్తులు తమకు అనుకూలంగా ఉన్న రోజు అన్నదాత కోసం భాగస్వామ్యం కావాలని అలాగే ఆలయంలో గోమాత గ్రాసంకు సహకరించాలని భక్తులను కోరారు.

మెట్ పల్లి సిఐ ఎ నిరంజన్ రెడ్డిని ఘనంగా సన్మానించిన ప్రెస్ క్లబ్ సభ్యులు

షణ్ముఖ వెలుగు మెట్ పల్లి క్రైమ్ ప్రతినిధి జనవరి 29: గణతంత్ర దినోత్సవం సందర్భంగా కేంద్ర ప్రభుత్వం అందజేసే ప్రతిష్టాత్మక ఇండియన్ పోలీస్ మెడల్ కు మెట్ పల్లి సీఐ నిరంజన్ రెడ్డిని ఎంపిక చేయడంతో బుధవారం మెట్ పల్లి ప్రెస్ క్లబ్ ప్రింట్ మీడియా (టి యు డబ్ల్యూ జే ఐజేయు) ఆధ్వర్యంలో కార్యవర్గ సభ్యులు సీఐ నిరంజన్ రెడ్డిని పట్టణంలోని సర్కిల్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. జాతీయ స్థాయిలో అందజేసే ప్రతిష్టాత్మక అవార్డు కు మెట్ పల్లి సర్కిల్ ఇన్ స్పెక్టర్ హోదాలో నిరంజన్ రెడ్డి ఎంపిక కావడం గర్వంగా ఉందని అవార్డు ప్రదానోత్సవం లో దేశ రాజధానిలో రాష్ట్రపతి నోట మెట్ పల్లి పేరు వినబడుతుండడం సంతోషదాయకం అన్నారు. ఈ కార్యక్రమంలో మెట్‌పల్లి ప్రెస్ క్లబ్ ప్రింట్ మీడియా అధ్యక్షుడు ఆగ సురేష్, ప్రధాన కార్యదర్శి భూరం సంజీవ్, ఉపాధ్యక్షుడు మహమ్మద్ అజీమ్, కార్యవర్గ సభ్యులు సాజీత్, అఫ్రోజ్ తదితరులు పాల్గొన్నారు.

కొలనుపాక వాగును పట్టించుకోండి మహా ప్రభో...భయాందోళనలతో ప్రయాణికులు ప్రజలు

షణ్ముఖ వెలుగు ఆలేరు ప్రతినిధి జనవరి 29: యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం కొలనుపాక వాగు వర్షాకాలం కానప్పటికీ కూడా తన ఉగ్ర రూపాన్ని ప్రదర్శిస్తోంది. భారతదేశంలోనే ప్రసిద్ధిగాంచిన పుణ్యక్షేత్రాలకు నిలయమైన కొలనుపాక గ్రామానికి ఇదే దారి గుండా ప్రయాణికులతో కిటకిటలాడుతుంది. ప్రయాణికులే కాకుండా దేశ నలుమూలల నుండి భక్తులు వీఐపీలు రాజకీయ నాయకులు ఉన్నత పదవుల్లో ఉన్న ప్రముఖులు ఇదే దారి గుండా వెళ్లాల్సి వస్తుంది. అయినప్పటికీ ఈ వాగు మరమ్మత్తులకు నోచుకోక పోవడం శోచనీయమని ప్రయాణికులతో పాటు స్థానికులు బాధను వ్యక్తం చేస్తున్నారు. ఈ వాగు ఉధృతి తో వాగులో పడి ఎందరో గాయాల పాలవ్వడమే కాక అంగ వికలాంగులు కావడం ఆందోళన కలిగిస్తోంది అని తెలిపారు. తరచూ ఎన్నో ఆక్సిడెంట్లు జరుగుతున్నప్పటికీ కూడా పాలకులు పట్టించుకోకపోవడం బాధాకరమని స్థానిక ప్రజలు పేర్కొన్నారు. యాక్సిడెంట్ల ను నివారించేందుకు ఇకనైనా పాలకులు వెంటనే శిథిలావస్థలో ఉన్న ఈ వాగుకు మరమ్మత్తులు చేయాలని కోరారు.

రైతు భరోసాకు దరఖాస్తు చేసుకోండి- ఏఈఓ యుగంధర్ యాదవ్

షణ్ముఖ వెలుగు శ్రీరంగాపురం మండలం ప్రతినిధి జనవరి 29: జనవరి 1 నాటికి కొత్తగా పట్టాదారు పాస్ బుక్ పొందిన రైతులు రైతు భరోసాకు దరఖాస్తు చేసుకోవాలని వ్యవసాయ విస్తరణ అధికారి యుగేందర్ యాదవ్ కంబాళాపురం రైతు వేదిక క్లస్టర్ లో తెలిపారు. కంబాళాపురం రైతు వేదిక క్లస్టర్ పరిధిలోని కంబాళాపురం, తాటి పాముల గ్రామాల రైతులు దరఖాస్తు ఫారం తో పాటు పాస్ బుక్, ఆధార్ కార్డు,బ్యాంక్ అకౌంట్ జిరాక్స్ లతో కంబాలపురం రైతు వేదికలో సమర్పించి దరఖాస్తు చేసుకోవాలని వారు సూచించారు.

ఉప్పల్ డిగ్రీ కళాశాల కు స్థలం మంజూరు - ఫలించిన ఎమ్మెల్యే కృషి

షణ్ముఖ వెలుగు కాప్రా సర్కిల్ ప్రతినిధి జనవరి 29: చాలా రోజుల నుండి స్వంత స్థలం లేక ప్రభుత్వ పాఠశాల లోనే డిగ్రీ కళాశాల నడుస్తుంది. కళాశాల కు స్థలం మంజూరు చేయాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ని అడగగా వెంటనే ఎమ్మెల్యే మంత్రి శ్రీధర్ బాబు వద్ద స్థలం కేటాయించాలని కోరడంతో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి విజ్ఞప్తి మేరకు మంత్రి శ్రీధర్ బాబు స్థలం మంజూరు చేశారు కళాశాల యాజమాన్యం మంత్రి శ్రీధర్ బాబుకు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి లకు కృతజ్ఞతలు తెలిపారు. వారు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని ఏఎస్ రావు నగర్ డివిజన్ పరిధిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు .ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ విజయ్ కుమార్ ప్రిన్సిపాల్ రవి ప్రసాద్ వైస్ ప్రిన్సిపల్ తిరుపతి అసోసియేట్ ప్రొఫెసర్ గీత అసిస్టెంట్ ప్రొఫెసర్ భారసా పార్టీ నాయకులు గంధం నాగేశ్వర్ రావు, అన్య బాల కృష్ణ, మహేష్ గౌడ్, నవీన్ గౌడ్ , జెట్ట కిషోర్, సుక్క కిరణ్, ఇంద్రయ్య, బింగి భరత్ ,కడిగ శేఖర్, రాజు ఐలేష్ మహేందర్, శ్రీనివాస్ చారి, లింగం పల్లి ప్రభాకర్, యుగెందర్ రెడ్డి, రోశయ్య మనీష్, రాజు లింగాయత్ తదితరులు పాల్గొన్నారు

చల్లూరి రాహుల్ ఆధ్వర్యంలో సీఎం డిప్యూటీ సీఎం ల చిత్ర పటాలకు పాలాభిషేకం

షణ్ముఖ వెలుగు హుజురాబాద్ రూరల్ ప్రతినిధి జనవరి 29: రెండవ విడత దళిత బంధు విడుదల పై హర్షం వ్యక్తం చేసిన హుజురాబాద్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ నాయకులు మరియు కాంగ్రెస్ నాయకులు ఈ సందర్భంగా మొదటగా అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి సియం రేవంత్ రెడ్డి మరియు ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క రాష్ట్ర రవాణాశాఖ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ జిల్లా ఇంఛార్జి కవ్వంపల్లి సత్యనారాయణ హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి శ్రీ వొడితల ప్రణవ్ బాబు ల చిత్ర పటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా హుజురాబాద్ నియోజకవర్గ దలితులు కాంగ్రెస్ పార్టీకి రుణ పడి ఉంటారని యూత్ కాంగ్రెస్ నాయకులు చల్లూరి రాహుల్ అన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు మహిళా కాంగ్రెస్ నేతలు,సోషల్ మీడియా నాయకులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు దళిత సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు

ఎస్సీ కులం లోని ఏ, బి, సి, మరియు డి వర్గీకరణ తీర్పును అమలు చేయాలి

మాదిగ లాయర్స్ ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మొలుగూరి సదయ్య

షణ్ముఖ వెలుగు జమ్మికుంట ప్రతినిధి జనవరి 29 : భారతదేశ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు లో భాగంగా ఎస్సీ కులంలో ఏ, బి, సి, మరియు డి వర్గీకరణ తీర్పును అమలు చేయాలని ఫిబ్రవరి 7 తేదీన హైదరాబాదులో ఎమ్మార్పీఎస్ మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో జరగబోవు వేల గొంతులు లక్షల డప్పు లతో కార్యక్రమం పురస్కరించుకొని తేదీ 28 జనవరి రోజున తెలంగాణ హైకోర్టులో మాదిగ లాయర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో బార్ కౌన్సిల్ ఆఫ్ తెలంగాణ సంఘీభావం తో హైకోర్టు నాలుగో గేటు నుండి ఆరో గేటు వరకు మందకృష్ణ మాదిగ మరియు బార్ కౌన్సిల్ సభ్యులు సంఘీ భావం వివిధ కులాల న్యాయవాదులు మరియు మాదిగల యాడ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో డప్పులు కొడుతూ ఫిబ్రవరి 7న జరగబోయే కార్యక్రమానికి పెద్ద ఎత్తున తరలిరావాలని మంద కృష్ణ మాదిగ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాదిగ లాయర్స్ ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి న్యాయవాది మొలుగూరి సదయ్య పాల్గొని మాట్లాడుతూ భారతదేశానికి స్వతంత్ర సమయంలో న్యాయవాదులు నాయకత్వం వహించడం జరిగింది, తెలంగాణ రాష్ట్రం ఏర్పడడం లో న్యాయవాదుల పాత్ర ప్రముఖమైనదని ఎస్సి వర్గీకరణ మరియు ఫిబ్రవరి 7 న జరగబోయే కార్యక్రమానికి న్యాయవాదులు పెద్ద ఎత్తున పాల్గొంటున్నారని మాదిగ లాయర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తెలియజేశారు

హామీల అమలును పక్కదారి పట్టించడానికే

గద్దర్ ను తెరపైకి తెచ్చి రాజకీయం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

కాంగ్రెస్ వంచనను ప్రజలు క్షమించరు

ఎన్నికలైన ఏడాది తర్వాత ప్రజల్ని ఇంకా మోసం చేయడమేంటి...

పథకాలు అమలు పై ఉప ముఖ్యమంత్రి భట్టి వ్యాఖ్యలపై ఫైర్

రేవంత్ రెడ్డి సర్కార్ కు జగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి కరండ్ల మధుకర్ సూటి ప్రశ్నలు

షణ్ముఖ వెలుగు మేడిపల్లి మండలం ప్రతినిధి జనవరి 29: జగిత్యాల జిల్లా మేడిపల్లి మండల కేంద్రంలో బిజెపి మండలాధ్యక్షుడు ముంజ శ్రీనివాస్ బిజెపి నాయకులతో విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా నాలుగు హామీలను అమలు చేస్తామని చెప్పి గ్రామాల్లో గ్రామసభల పేరిట జాబితాలను సిద్ధం చేస్తున్నట్టు ప్రజలను మోసం చేసి చివరికి మండలానికి ఒకటే గ్రామంలో ఈ పథకాల అమలు చేస్తున్నట్టు దశల వారీగా మిగతా గ్రామాల్లో అమలు చేస్తామని చెప్పడం సిగ్గు చేటు అని అన్నారు . ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా ఎప్పటికప్పుడు ప్రజల యొక్క దృష్టి మరల్చే ప్రయత్నం చేస్తూనే ఉంది దాంట్లో భాగంగానే గద్దర్ కు పద్మశ్రీ అవార్డు కేంద్రం ఇయ్యకుండా మోసం చేసిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అవాకులు, చెవాకులు పేల్చడం కేంద్ర ప్రభుత్వాన్ని నిందించడం అనేది జరిగిందని దానిపై స్పందించిన కేంద్ర మంత్రి బండి సంజయ్ గద్దర్ కు పద్మశ్రీ అవార్డు వచ్చే అర్హత ప్రమాణాలు ఉన్నాయా లేవా ఆలోచించి ప్రతిపాదనలు పంపాలి తప్పా ఇలాంటి దిగజారుడు రాజకీయాలు చేయొద్దు అనే విషయాన్ని తెలియజేశారు వారిపై దేశద్రోహం కేసులు నమోదయ్యాయి అని అది కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోనే నమోదయ్యాయి అనే విషయాన్ని మర్చిపోయి కేవలం ఇచ్చిన హామీలు నెరవేర్చలేక ప్రజల నుంచి వచ్చే వ్యతిరేకత ను తట్టుకోలేక ప్రజల మైండ్ డైవర్ట్ చేయడం కోసమే ఈ దిగజారుడు రాజకీయాలు బండి సంజయ్ మీద చేస్తున్న విషయాన్ని ప్రజలు గమనిస్తున్నారని ఇప్పటికైనా మేము కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హెచ్చరిస్తూ ఉన్నాం ఇలా ప్రజలను దృష్టి మరల్చి రాజకీయాలు ఎన్ని రోజులు చేస్తారని ఇలాంటి పరిస్థితిని భారతీయ జనతా పార్టీ చూస్తూ ఊరుకోదని ఒక సంవత్సర కాలం పాటు మీకు అవకాశం ఇచ్చిన ప్రజలకు మీరు ఇచ్చిన హామీలు నెరవేర్చకపోవడం మీరు ఇస్తానన్న నాలుగు హామీలు రైతు భరోసా, ఇందిరమ్మ ఇల్లు,ఇందిరమ్మ భరోసా,రేషన్ కార్డులు ప్రతిష్టాత్మకంగా తీసుకొని నెరవేర్చుతామని చెప్పిన ఈ నాలుగు పథకాలను మీరు వెంటనే ప్రతి గ్రామంలో అమలు చేసే వరకు వదిలిపెట్టేది లేదని మండలానికి ఒక్క ఊరిలోనే పథకాలు అని ఎన్నికల మ్యానిఫెస్టోలో ఎందుకు పెట్టలే...?వంద రోజుల్లోనే హామీలు అమలు చేస్తామని మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ సర్కారు.. వన్ ఇయర్ తర్వాత వన్ విలేజ్ అనడం తెలంగాణ ప్రజలను వెన్నుపోటు పొడవడమేనని జగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి కరండ్ల మధుకర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మండలానికి ఒక్క గ్రామాన్ని యూనిట్‌గా తీసుకొని ఆ గ్రామంలో 4 పథకాలను అమలు చేస్తాం' అని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చేసిన వ్యాఖ్యలపై ఆయన ఆగ్రహం వ్యక్తంచేశారు. అన్నీ ఇస్తామని మభ్యపెట్టి ఏడాది తర్వాత ఒక్క గ్రామమే అని పేర్కొనటం సర్కార్ దిగజారుడుతనానికి నిదర్శనమని మండిపడ్డారు. రాష్ట్రంలోని ప్రతి మండలం, ప్రతి గ్రామంలోని ప్రతి ఇంటా అబద్ధపు హామీలు ఊదరగొట్టి, గద్దెనెక్కి నాన్చి నాన్చి ఇప్పుడు మండలానికి ఒక గ్రామంలోనే పథకాలను ప్రారంభించడం ఎంతవరకు సమంజసమని నిలదీశారు. చేతకాని కాంగ్రెస్ ప్రభుత్వం ఒక గ్రామంలో మాత్రమే పథకాలు ప్రారంభించి చేతులు దులుపుకోవాలని చూస్తుందని, ఇది ముమ్మాటికీ యావత్ తెలంగాణ ప్రజలను మోసం చెయ్యడమేనన్నారు . రాష్ట్ర ప్రభుత్వం ఈ స్పీడుతో పథకాలను ప్రభుత్వం అమలు చేసుకుంటూపోతే 60 ఏండ్లయినా తెలంగాణలోని అన్ని గ్రామాలకు పథకాలు అందవని అన్నారు. కాంగ్రెస్ అధికారం లోకి రావడానికి అడ్డగోలు డ్రామాలు చేసిందని , నాడు ఒక మాట నేడు ఒక మాట మాట్లాడుతుందన్నారు.'మండలానికి ఒక గ్రామంలోనే కాంగ్రెస్ మ్యానిఫెస్టో, గ్యారెంటీ కార్డులను పంచిండ్రా?, ఒక్క ఊరిలోనే ప్రచారం చేసి, ఆ మేరకే హామీలిచ్చి, కేవలం ఆయా గ్రామాల ప్రజలనే ఓట్లు అడిగిండ్రా?' అని ప్రశ్నలు సందించారు. కాంగ్రెస్ పార్టీ అనేక గడువులు పెట్టి వాయిదాల మీద వాయిదాలు పెట్టి చివరికి రాష్ట్ర ప్రజలను గణతంత్ర దినోత్సవం సందర్భంగా మోసం చేసిన తీరు దుర్మార్గమని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఎన్నికల ప్రచారంలో మండలానికి ఒక్క గ్రామంలోనే పథకాలను అమలు చేస్తామని ప్రభుత్వం చెప్పలేదని విమర్శించారు. ప్రజలను వంచించిన కాంగ్రెస్‌ను ప్రజలు క్షమించరని, ఇప్పటికైనా బుద్ధి మార్చుకోకపోతే కాంగ్రెస్ కు తగిన శాస్తి జరుగుతుందని హెచ్చరించారు. ఆరు గ్యారెంటీలు, 420 హామీల పేరుతో కాంగ్రెస్ చేసిన నయవంచనను తెలంగాణ ప్రజలు క్షమించబోరని స్పష్టంచేశారు. అన్ని గ్రామాల ప్రజలు కాంగ్రెస్ మోసపూరిత వాగ్దానాలను గుర్తుపెట్టుకున్నారని తెలిపారు. కాంగ్రెస్ చేతిలో మోసపోయిన ప్రతి గ్రామంలోని ప్రజలకు బిజెపి అండగా ఉంటుందని , కాంగ్రెస్ చేసిన ఈ దుర్మార్గానికి, మోసానికి అనేక రకాలుగా ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తామని కరండ్ల మధుకర్ పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే మండలానికి ఒక ఊరు అనే మోసపూరిత విధానాన్ని పకనపెట్టి అన్ని గ్రామాల్లో స్యాచురేషన్ పద్ధతిలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు .ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి కరండ్ల మధుకర్ కిషన్ ముర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి పల్నాడు జలపతి రెడ్డి బిజెపి సీనియర్ నాయకులు ఎస్ ఎన్ రెడ్డి కొప్పెర జలంధర్ రెడ్డి మండల ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ మండల యువ మోర్చా అధ్యక్షుడు గోసికి మధుసూదన్ దాసరి రఘు, చందా రమేష్ శివ తదితరులు పాల్గొన్నారు

సిఎం రేవంత్ రెడ్డి చిత్ర పటానికి

పాలాభిషేకం చేసిన దళిత బంధు సాధన సమితి కమిటీ

షణ్ముఖ వెలుగు వీణ వంక ప్రతినిధి జనవరి 29: వీణ వంక మండల కేంద్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్ శ్రీధర్ బాబు నియోజకవర్గ ఇన్చార్జి ఒడితల ప్రణవ్ బాబు చిత్రపటాలకు దళిత బంధు సాధన సమితి ఆధ్వర్యంలో పాలాభిషేకం చేసి స్వీట్లు పంపిణీ చేశారు . దళితులకు దళిత బంధు ప్రవేశపెట్టి రెండో విడత నిధులు ఇవ్వకుండా జాప్యం చేసిన గత బిఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయిన తరువాత దళిత బంధు రెండో విడత నిధుల కోసం దళితులంతా కలిసి నియోజకవర్గ ఇన్చార్జి ప్రణవ్ బాబు వద్దకు వెళ్లగా ఆయన జిల్లా మంత్రి పొన్నం ప్రభాకర్ తో చర్చించి ఇట్టి సమస్యను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ద్వారా నిధులు మంజూరు చేయించారు . ఈ సందర్భంగా దళిత సోదరులు, మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఎండీ సాహెబ్ హుస్సేన్, మహంకాళి రమేష్, కండె మహేందర్ లు మాట్లాడుతూ. గత బిఆర్ఎస్ ప్రభుత్వం శాసనసభ ఎన్నికల కంటే ముందు దళిత బంధు నిధులను ఆపిన ఘనత బిఆర్ఎస్ పార్టీదని కాంగ్రెస్ ప్రభుత్వం దళితుల పట్ల చిత్తశుద్ధితో పనిచేస్తూ వారి నిధులు విడుదలకు హామీ ఇవ్వడం జరిగింది. దళితుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం అంకిత భావంతో వారి సమస్యల పట్ల నిరంతరం పోరాడుతుందని స్థానిక శాసనసభ్యులు ఈ నిధులు మంజూరు వెనుక తను ఉన్నట్లు చెప్పుకోవడం హాస్యాస్పదంగా ఉందని గతంలో మంజూరు కావలసిన నిధులను వారి ఎన్నికల కోసం ఆపి నేడు అవి విడుదల కాగానే నేను కృషి చేస్తేనే వచ్చాయని అనడం సిగ్గు చేటు అని ఇప్పటికైనా వీణ వంక మండలంలో దళిత సోదరులు ఇలాంటి కల్లబొల్లి మాటలకు నమ్మకుండా రాబోయే రోజులలో కాంగ్రెస్ పార్టీకి అండగా ఉంటామని అని అన్నారు. ఈ కార్యక్రమంలో దళిత బంధు సాధన సమితి నాయకులు మహంకాళి రమేష్, గాజుల కుమార్, అంబాల శాంతన్, గాజుల ప్రవీణ్, వడ్డేపల్లి అమోల్, కండే మహేందర్, గాజుల రాజేందర్ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఎండీ సాహెబ్ హుస్సేన్, మాజీ సర్పంచ్ చిన్నాల ఐలయ్య, మాజీ మార్కెట్ డైరెక్టర్ వడ్డేపల్లి కొమురయ్య, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్ష ఉపాధ్యక్షులు శీలం సురేందర్ రెడ్డి, పోతరవేన సతీష్, నాయకులు జున్నుతుల మధుకర్ రెడ్డి, నాగిడి రాంరెడ్డి, దసరపు శంకర్,సంపత్, దసారపు ఎల్లయ్య, కండె ఆశీర్వాదం తదితరులు పాల్గొన్నారు

ప్రతి డ్రైవర్ రోడ్డు భద్రత నియమాలు పాటించాలి

హుజురాబాద్ మోటార్ వాహనముల తనిఖీ అధికారి కంచి వేణు

షణ్ముఖ వెలుగు జమ్మికుంట ప్రతినిధి జనవరి 29: రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని మోటారు వాహనాల తనిఖీ అధికారి కంచి వేణు అన్నారు. జాతీయ రోడ్డు భద్రతా మహోత్సవం సందర్భంగా జమ్మికుంట లారీ అసోసియేషన్ లో ఓనర్స్ మరియు డ్రైవర్స్ కు అవగాహన కల్పించారు. డ్రైవింగ్ లో నైపుణ్యం సరిగా లేకపోవడం, రోడ్డు భద్రతా జాగ్రత్తలు పాటించకపోవడం, అవగాహన లేకపోవడం, ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించడం వల్ల ఇలాంటి ప్రమాదాలు చాలా జరుగుతున్నాయి. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనం నడపడం, మద్యం సేవించి వాహనం నడపడం, మొబైల్ ఫోన్ వినియోగిస్తూ డ్రైవింగ్ చేయడం వంటి చర్యలు ప్రమాదాలకు దారి తీస్తాయన్నారు. వాహనము మలుపు తిరుగుతున్నప్పుడు నిలుపు ఉన్నప్పుడు చేతితో సరైన సంకేతాలు ఇవ్వాలని ముందు వెళ్లే వాహన డ్రైవరు ఇవ్వనిచో వాహనము దాటుటకు ప్రయత్నించండి అని అన్నారు కదులుతున్న వాహనాన్ని ఎక్కడం కానీ దిగడం కానీ చేయకూడదని రాత్రి సమయంలో ఎదురుగా వాహనములు వచ్చినప్పుడు హెడ్ లైట్ డిమ్ చేయాలని ఇరుకు వంతెన వద్ద ట్రాఫిక్ ను గమనించి సహనము తో దాటాలని క్షేమంగా చేరుటకు ఏకైక మార్గమని తడిగా ఉన్న ఆయిల్ ఉన్న ఇసుక దుమ్ము బురద రోడ్డుపై వేగంగా వెళ్ళుట ప్రమాదకరమని రోడ్డు నిబంధనలు సూచనలకు డ్రైవర్లు కే కాదు పాదాచారులకు కూడా వర్తింప చేస్తాయని పాదాచారులు రోడ్డుకు ఇరువైపులా చూసి వాహనము రానప్పుడు జీబ్రా లైన్ లో రోడ్డు ను వాటాలను నిర్ధారిత స్థలంలో మాత్రమే వాహనాన్ని పార్కింగ్ చెయ్యాలని రాత్రి వేళల్లో వాహనాన్ని నిలిపి ఉంచినప్పుడు పార్కింగ్ లైటు తప్పనిసరిగా వెయ్యాలని ఇన్సూరెన్స్ రెన్యువల్ ట్యాక్స్ పొల్యూషన్ రికార్డులన్ని బస్సులో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. రోడ్డు నిబంధనలు పాటించాలని మద్యం తాగి నియమాలు ఉల్లంఘించి వాహనాలు నడిపి ప్రమాదాలు కొని తెచ్చుకోవద్దన్నారు. ద్విచక్రవాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు వాహనదారులు బయటకు వెళ్లేటప్పుడు, కుటుంబ సభ్యులు తమ కోసం వెయ్యి కళ్లతో ఎదురు చూస్తుంటారన్న విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. ప్రమాదాల్లో పెద్ద దిక్కును కోల్పోతే కుటుంబం మొత్తం రోడ్డున పడుతుందన్నారు. కాబట్టి వాహనం నడిపేటప్పుడు తప్పనిసరిగా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రాన్స్ పోర్ట్ కానిస్టేబుల్ నాగరాజు, హెూంగార్డు గుర్రం శ్రీకాంత్ గౌడ్, డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

సీసీ కెమెరాలతో నేరాల నిర్మూలన

సీసీ కెమెరాల పై అవగాహన కార్యక్రమం
నిర్వహించిన పెబ్బేరు ఎస్సై హరిప్రసాద్ రెడ్డి

షణ్ముఖ వెలుగు పెబ్బేరు మండలం ప్రతినిధి జనవరి 29: పెబ్బేరు మండలంలోని బునియాదిపురం గ్రామంలో బుధవారం గ్రామపంచాయతీ ఆవరణలో స్థానిక ఎస్సై హరిప్రసాద్ రెడ్డి సీసీ కెమెరాల గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ హరిప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన సేవలు గురించి సీసీ కెమెరాలు ఎంతగానో దోహద పడతాయని మరియు టెక్నాలజీ ద్వారా ప్రజలకు మరింత దగ్గర సేవలు చేయడానికి సీసీ కెమెరాలు ఉపకరిస్తాయని అమాయకులను చట్టం నుండి రక్షించడానికి సిసి కెమెరాలు బాగా ఉపయోగపడతాయని సీసీ కెమెరాలు ఫుటేజ్ వల్ల కోర్టులో నిందితులకు తప్పకుండా శిక్ష పడుతుందని సీసీ కెమెరాల వల్ల నేరాలు జరగకుండా నియంత్రించవచ్చని అదే కాకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండడానికి కూడా ఉపకరిస్తాయని అన్నారు. ఒక్క సీసీ కెమెరా 100 మంది కానిస్టేబుల్ తో సమానమని, 24 గంటలు 365 రోజులు నిర్విరామంగా నిరంతరాయంగా సీసీ కెమెరాలు పనిచేస్తాయని సీసీ కెమెరాల ఏర్పాటుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. తదనంతరం గ్రామ పెద్దలు నాయకులు ఎస్ఐ హరిప్రసాద్ రెడ్డిని శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేష్ సాగర్,టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు వనం రాములు, విజయ్ గౌడ్,వనం మల్లేష్ యాదవ్, గ్రామ పెద్దలు బాలస్వామి, కురుమన్న, విష్ణు, నాగన్న, శివరాజు ,గ్రామపంచాయతీ సిబ్బంది అశోక్, కురుమన్న మరియు యువకులు పాల్గొన్నారు

స్థానిక సంస్థల ఎన్నికల కోసం
దిగజారుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం

బిజెపి మండల అధ్యక్షులు రాం శెట్టి మనోజ్ డిమాండ్

షణ్ముఖ వెలుగు మహాదేవ్ పూర్ మండల ప్రతినిధి జనవరి 29 గణతంత్ర దినోత్సవం రోజు అన్నీ గ్రామాల ప్రజలకు నాలుగు పథకాలు అమలు చేస్తామని చెప్పి నిన్నటి రోజున మహాదేవ్ పూర్ మండలం లోని ఎలకేశ్వరం గ్రామం లో గ్రామ సభ ఏర్పాటు చేసి అక్కడ లిస్టు లో వచ్చిన 116 మందికి గాను సుమారు 10 మందికి ప్రోసిడింగ్ కాపీలు ఇవ్వడం జరిగిందని చిన్న గ్రామం అయిన ఎలకేశ్వరం లో 116 మందికి ఇండ్లు ఇస్తే మరి అంత కంటే పెద్ద గ్రామాలైన మహాదేవ్ పూర్, కాళేశ్వరం సూరారం,బేగ్లూర్, అంబటి పెల్లి వంటి పెద్ద గ్రామాల్లో ఎన్ని ఇండ్లు ఇవ్వగలరని ప్రశ్నించారు మొదటి విడతలో మంథని నియోజకవర్గంలోని పది మండలాలకు కలిపి 3500 ఇండ్లు ప్రభుత్వం ఇస్తుందని చెప్పిన స్థానిక ఎమ్మెల్యే తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి 3500 ఇండ్లను 10 మండలాల్లో లిస్టులో వచ్చిన అందరికీ ఏ రకంగా ఇవ్వగలరో ప్రజలకు చెప్పాలని ఎందుకు మోసం చేస్తున్నారో చెప్పాలని భారతీయ జనతా పార్టీ పక్షాన డిమాండ్ చేశారు . రాబోతున్న స్థానిక సంస్థల ఎన్నికల కోసం ప్రజలను తప్పుదారి పట్టించి ఓట్లు వేయించుకొని సర్పంచులు గా, ఎంపీటీసీ లుగా, జడ్పిటిసి లు గా గెలవాలనే మీ మోసాన్ని త్వరలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో గ్రామ గ్రామాన తిరిగి మీ మోసాన్ని తిప్పి కొడతామని ప్రజల కోసం ప్రజా ఉద్యమాలు భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో మొదలు పెట్టబోతున్నామని తెలియజేశారు అడిషనల్ కలెక్టర్ వచ్చి అటెండ్ అయిన ఈ ప్రోగ్రాం మండలంలోని ఒక గ్రామానికే పరిమితం అవుతుందా అన్ని గ్రామాల్లో కూడా త్వరలో ఇవ్వబోతున్నారా అనేది అర్థం లేకుండా వ్యవహరించడం సరైన పద్ధతి కాదని ఈ సందర్భంగా అడిగాడు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం ద్వారా కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ ఇస్తున్న ఇండ్లకు ఇందిరమ్మ పేర్లు పెడితే సహించేది లేదని ప్రభుత్వం పద్ధతి మార్చుకొని సరైన విధంగా వ్యవహరించాలని భారతీయ జనతా పార్టీ పక్షాన డిమాండ్ చేశారు

స్వామివారిని దర్శించుకున్న నేతలు

షణ్ముఖ వెలుగు ఎల్లారెడ్డి పేట మండల ప్రతినిధి జనవరి 29: పెరమాండ్ల ఆలయాన్ని దర్శించుకున్న డాక్టర్ జి సత్యనారాయణ స్వామి, మాజీ జడ్పిటిసి చీటి లక్ష్మణ్ రావు ఈ సందర్భంగా డాక్టర్ సత్యనారాయణ స్వామికి ఆలయ కమిటీ ఆలయ ప్రతి రూపం జ్ఞాపికను ఆలయ నిర్వాహకులు రామ్ రెడ్డి, ముత్యాల ప్రభాకర్ రెడ్డి తో కలసి అందజేసారు. ఈ కార్యక్రమంలో సెస్ డైరెక్టర్ వరుస కృష్ణ, నంది కిషన్, మీసం రాజం, రాజిరెడ్డి, సంతోష్ పాల్గొన్నారు.

జాన్ వెస్లీ ఎంపిక పట్ల హర్షం

శుభాకాంక్షలు తెలిపిన మండలం సీపీఐ ఎం నాయకులు

షణ్ముఖ వెలుగు,వనపర్తి జిల్లా ప్రతినిధి జనవరి 29: తెలంగాణ సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా జాన్ వెస్లీ ఏకగ్రీవంగా ఎన్నిక కావడం పట్ల మదనా పురం మండల సీపీఐ ఎం నాయకులు హర్షం వ్యక్తం చేశారు. వనపర్తి జిల్లా మండలం కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా దగ్గర రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికైన కామ్రేడ్ జాన్ వెస్లీ కి శుభాకాంక్షలు తెలిపి రెడ్ సెల్యూట్ చేశారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శి వెంకట్ రాములు మాట్లాడుతూ.. విద్యార్థి యువజన అదే విధంగా కేవీపీ ఎస్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో అంటరానితనానికి వ్యతిరేకంగా సైకిల్ యాత్ర వారు నిర్వహించారని తెలిపారు. ప్రజా సంఘాల్లో చురుగ్గా పనిచేస్తూ అంచెలంచెలుగా ఎదిగి నేడు తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా సంగారెడ్డి జిల్లా కేంద్రంలో జరిగిన మహా సభల్లో తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఉమ్మడి మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లాకు చెందిన అమరచింత పట్టణ నివాసి అయిన జాన్ వెస్లీని సిపిఎం పార్టీ రాష్ట్ర నూతన ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మని వర్ధన్,చెన్నయ్య,వెంకటేష్, చీర్ల ప్రసాద్ చిరంజీవి,మాసన్న లక్ష్మయ్య,మొగిలి,శివాజీ నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదాల నివారణకు హెల్మెట్ తప్పక ధరించాలి

తొర్రూరు డీఎస్పీ కె. కిశోర్ కుమార్
రోడ్డు భద్రత మహోత్సవాల సందర్భంగా బైక్ ర్యాలీ

షణ్ముఖ వెలుగు డోర్నకల్ ప్రతినిధి జనవరి 29: రోడ్డు ప్రమాదాలు నివారించాలంటే హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని తొర్రూరు డీఎస్పీ కిషోర్ కుమార్ అన్నారు. రోడ్డు భద్రతా మహోత్సవాలను పురస్కరించుకొని మరిపెడ మండల కేంద్రంలో ద్విచక్ర వాహన ర్యాలీ లో పాల్గొన్నారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుటుంబ శ్రేయస్సు ను దృష్టిలో పెట్టుకుని ప్రతీ ఒక్క ద్విచక్ర వాహన చోదకుడు హెల్మెట్ ధరించాలని, మద్యం సేవించి వాహనం నడపడం, ట్రిపుల్ రైడింగ్, సెల్ ఫోన్ డ్రైవింగ్ చేయడం లాంటి తప్పుడు చర్యలతో కాకుండా ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ క్షేమంగా గమ్యం చేరడం మనతో పాటు మన కుటుంబానికి శ్రీరామ రక్ష గా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మరిపెడ సీఐ రాజకుమార్,మరిపెడ ఎస్సై లు సతీష్, సంతోష్ కుమార్ లు, సీరోల్ ఎస్సై నాగేష్ పోలీస్ సిబ్బంది పట్టణ యువకులు తదితరులు పాల్గొన్నారు

చౌడేశ్వరి జాతర సందర్భంగా ట్రాఫిక్ మళ్లింపు

పెబ్బేరు ఎస్సై హరిప్రసాద్ రెడ్డి

షణ్ముఖ వెలుగు పెబ్బేరు మండలం ప్రతినిధి జనవరి 29 : పెబ్బేరు పట్టణంలో నాలుగు రోజుల పాటు అంగరంగా వైభవంగా జరిగే చౌడేశ్వరి మాత జాతర సందర్భంగా పెబ్బేరు సుభాష్ చంద్రబోస్ విగ్రహం నుంచి వనపర్తి వెళ్ళు వాహనాల దారి మళ్లించి నట్లు స్థానిక ఎస్సై హరిప్రసాద్ రెడ్డి తెలిపారు. పెబ్బేరు సంత బజార్ నుంచి జర్నలిస్టు కాలనీ మీదుగా జూరాల ప్రధాన ఎడమ కాలువ వెంట వెళ్లాలని తెలిపారు. ఈ నిబంధనలు ఉత్సవాలు కొనసాగే వరకు అమల్లో ఉంటాయని ప్రతి ఒక్కరూ పోలీసు వారికి సహకరించాలని ఎస్సై కోరారు.

గిరిపురం ఉమ్మడి
గ్రామ కుమ్మర సంఘం కమిటీ ఎన్నిక

షణ్ముఖ వెలుగు మరిపెడ మండల ప్రతినిధి జనవరి 29: గిరి పురం గుండెపుడి బావోజి గూడెం వెంకంపాడు గ్రామాలను కలిపి ఉమ్మడి గ్రామ కుమ్మర సంఘం కమిటీని మరిపెడ మండల కమిటీ మరియు జిల్లా ఉపాధ్యక్షులు అలువాల వెంకన్న ఆధ్వర్యంలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు అలువాల ఉపేందర్ ప్రజాపతి మాట్లాడుతూ మన కుల బాంధవులు వనజీవి రామయ్య దంపతులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సన్మానించడం మన రాష్ట్ర కుమ్మరి కులానికి గర్వకారణమని తెలిపారు. గ్రామ గ్రామాన ఈ నూతన కమిటీలతో ఐక్యంగా ముందుకు సాగుతూ కుమ్మర కులస్తుల సమస్యలకు పరిష్కారం సాధించడానికి ఉపయోగపడతాయని తెలిపారు .జిల్లా స్థాయిలో రాష్ట్ర స్థాయిలో కులస్తులకు ఉన్న సమస్యల పరిష్కారానికి అహర్నిశలు సంఘం కోసం కష్టపడతానని హామీ ఇచ్చారు. ఈ నూతన కమిటీలో గౌరవ అధ్యక్షులుగా కొల్లూరి వెంకటేశ్వర్లు గౌరవ సలహాదారులుగా కొడిమాల మల్లయ్య ఉమ్మడి గ్రామ అధ్యక్షునిగా అలువాల అశోక్ ప్రధాన కార్యదర్శిగా ఏనుగుతల వెంకటరమణ సహాయ కార్యదర్శిగా గణపారపు విజయ్ కుమార్ కోశాధికారి కుడిమాల శీను లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు కార్యక్రమంలో మరిపెడ మండల ప్రధాన కార్యదర్శి దూకుంట్ల వెంకన్న కోశాధికారి పాల బిందెల సోమయ్య సలహాదారులు రాచకొండ రామచంద్రయ్య వర్కింగ్ ప్రెసిడెంట్ కుదురు పాక విష్ణువర్ధన్ అసోసియేట్ అధ్యక్షులు బొమ్మనపల్లి రమేష్ మరియు చిల్లంచర్ల గ్రామ కమిటీ అధ్యక్షులు అలువాల మల్లయ్య వివిధ గ్రామాల కుమ్మర కుల సంఘాల సభ్యులు పాల్గొన్నారు

మెట్ పల్లి మున్సిపల్
కార్యాలయాన్ని సందర్శించిన కలెక్టర్

షణ్ముఖ వెలుగు మెట్ పల్లి క్రైమ్ ప్రతినిధి జనవరి:29: మెట్ పల్లి మున్సిపల్ కార్యాలయాన్ని జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా పట్టణం లోని అంబేద్కర్ మిని స్టేడియం, డంపింగ్ యార్డ్, స్మశాన వాటిక లను సందర్శించారు. మిని స్టేడియం లో నిలిచిపోయిన పనుల వివరాలు అడిగి తెలుసుకున్నారు, డంపింగ్ యార్డ్ లో బయో మైనింగ్ త్వరగా ప్రారంభించాలని ఆదేశించారు, మరియు శ్మశాన వాటికలో ఉన్న పిచ్చి మొక్కలను తొలగించి నిత్యం పరిశు భ్రంగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే మున్సిపల్ అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం మున్సిపల్ కార్యాలయంలో సిబ్బంది చే సమావేశం నిర్వహించి మున్సిపల్ లో జరుగుతున్న పనుల వివరాలు మరియు రిపోర్ట్ లను విభాగాల వారీగా పరిశీలించి తగు సూచనలు, తీసుకోవలసిన జాగ్రత్తల గురించి మున్సిపల్ అధికారులకు తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ , ఆర్డీఓ ఎన్ . శ్రీనివాస్ , ఎం ఆర్ ఓ ఆర్. శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ టి. మోహన్ , డి.ఇ.ఇ కె. నాగేశ్వర్ రావు , టి.పి.ఓ ఆర్. రాజేంద్ర ప్రసాద్ , మీర్జా అజ్మతుల్లా బెగ్ రత్నాకర్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ విష్ణు వర్ధన్ రెడ్డి మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

చిన్న కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ పనులను
పరిశీలించిన అడిషనల్ కలెక్టర్

షణ్ముఖ వెలుగు మహాదేవ్ పూర్ మండల ప్రతినిధి జనవరి 29: భూపాలపల్లి జిల్లా అడిషనల్ కలెక్టర్, అశోక్ కుమార్ రెవెన్యూ చిన్న కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ లో భాగంగా బ్రాహ్మణ పల్లి గ్రామంలో డిస్ట్రిబ్యూటెడ్ కెనాల్ -1 పనులను తనిఖీ చేశారు. వీరి వెంట మహాదేవ్ పూర్ తహసీల్దార్ రాథోడ్ ప్రహ్లాద్ , డిఐ రాములు మండల సర్వేయర్ రాజ రమేష్ పాల్గొన్నారు

మండలి ఎన్నికలకు గులాబీ దూరం

-మొదటిపేజీ తరువాయి

అందులో రెండు ఉపాధ్యాయ నియోజకవర్గాలు, ఒకటి పట్టభద్రుల నియోజకవర్గం . ఆదిలాబాద్ – నిజామాబాద్ – కరీంనగర్ – మెదక్ పట్టభద్రుల నియోజకవర్గం నుంచి ఎమ్మెల్సీగా ఎన్నికైన కాంగ్రెస్ సీనియర్ నేత టి.జీవన్ రెడ్డి పదవి కాలం ముగుస్తుంది. ఆదిలాబాద్ – నిజామాబాద్ – కరీంనగర్ – మెదక్ టీచర్ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్సీగా ఎన్నికైన రఘోత్తమ్ రెడ్డి, వరంగల్ – ఖమ్మం – నల్గొండ టీచర్ నియోజకవర్గం నుంచి ఎన్నికైన నర్సిరెడ్డి పదవీ కాలం కూడా పూర్తి అవుతుంది. ఈ మూడు స్థానాల ఎన్నికలకు సంబంధించి ఓటర్ల నమోదు ప్రక్రియ జరుగుతోంది. మార్చి నెలలో ఎన్నికలు జరిగే అవకాశం ఉంది.ఎమ్మెల్సీ ఎన్నికల కోసం బీజేపీ ముందుగా రెడీ అయింది. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానానికి పటాన్ చెరు నియోజకవర్గానికి చెందిన అంజిరెడ్డిని ప్రకటించారు. ఉపాధ్యాయ నియోజకవర్గాలకు విద్యాసంస్థల యజమానుల్ని ప్రకటించారు. కాంగ్రెస్ పార్టీ మళ్లీ సిట్టింగ్ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డికి చాన్స్ ఇవ్వాలా లేకపోతే కొత్త వారికి చాన్సివ్వాలా అని ఆలోచిస్తోంది. ఉపాధ్యాయ నియోజకవర్గాల్లో మాత్రం మిత్రపక్షాలు అయిన కమ్యూనిస్టులకు మద్దతు ఇవ్వాలన్న ఆలోచన చేస్తున్నారు. త్వరలో నిర్ణయం తీసుకోనున్నారు. ఉపాధ్యాయ నియోజకవర్గాల ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రదానంగా ఆయా టీచర్ల సంఘాల మధ్యనే పోటీ ఉంటుంది. అందుకే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలపై రాజకీయ పార్టీలు ఎక్కువ దృష్టి పెడుతున్నాయి. 2019లో రాష్ట్రంలో అధికారంలో ఉన్నప్పటికీ గులాబీ పార్టీ అధికారికంగా అభ్యర్థిని ఎన్నికల బరిలో నిలపలేదు. స్వతంత్రంగా పోటీ చేసిన చంద్రశేఖర్ గౌడ్‌కు చివరి నిమిషంలో అనధికారిక మద్దతు పలికింది. కానీ జీవన్ రెడ్డి గెలిచారు. ఈ సారి ఏం చేయబోతున్నారన్నది మాత్రం స్పష్టత లేదు. పోటీ చేసేందుకు పలవురు ఆసక్తిగా ఉన్నారు. కరీంనగర్ మాజీ మేయర్ సర్దార్ రవీందర్ సింగ్, టీఎస్టీఎస్ మాజీ చైర్మన్ చిరుమల్ల రాకేష్, టీఎన్జీఓ మాజీ అధ్యక్షుడు దేవీ ప్రసాద్, బీఆర్ఎస్వీ అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్ అవకాశంపై హామీ ఇస్తే పని చేసుకుంటామన్నారు. కానీ ఎవరికీ గ్రీన్ సిగ్నల్ ఇవ్వకపోవడంతో సైలెంట్ గా ఉన్నారు. పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో సాధారణంగా రాజకీయ పార్టీలు పోటీ చేయబోవని, ఉద్యమ సమయంలో తెలంగాణ వాదం ఎజెండాగా పార్టీ అధినేత కేసీఆర్ ఆ ఎన్నికలను ఉపయోగించుకున్నారని కేటీఆర్ ఇటీవల వ్యాఖ్యానించారు. ఓటర్ల సంఖ్య కూడా చాలా తక్కువగా ఉంటుందని, వాటి కంటే స్థానిక సంస్థల ఎన్నికలు చాలా కీలకమని ఆయన చెప్పారు. అంటే ఈ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీకి దూరంగా ఉంటున్నారని అనుకుంటున్నారు. దానికి తగ్గట్లుగానే ఓటర్ల నమోదు సహా ఏ విషయంలోనూ బీఆర్ఎస్ చురుగ్గా లేదు. పరిస్థితి చూస్తూంటే.. ఎన్నికల గ్రౌండ్‌ను బీఆర్ఎస్.. కాంగ్రెస్, బీజేపీలకు వదిలేస్తున్నట్లుగా ఉందన్న అభిప్రాయం వినిపిస్తోంది.

వారి కన్నీరు తుడవాలనే రైతు రుణమాఫీ చేశాం

-మొదటిపేజీ తరువాయి

భూమికి, విత్తనానికి ఎలాంటి సంబంధం ఉందో, రైతులకు కాంగ్రెస్ పార్టీతో అదే విధమైన సంబంధం ఉందన్నారు. గతంలో బీఆర్ఎస్ ప్రకటించిన రూ.1 లక్ష రుణమాఫీని కూడా ఒకేసారి చేయలేదన్నారు. దీంతో రైతులపై రూ.11,145 కోట్ల మేర భారం పడిందని విమర్శించారు. గతంలో కోతల సమయానికి కూడా రైతుబంధు అందేది కాదని, కానీ తమది రైతు బాగుంటేనే దేశం బాగుంటుందని నమ్మే ప్రభుత్వమన్నారు. రాష్ట్ర బడ్జెట్‌లో వ్యవసాయం, అనుబంధ రంగాలకు 35 శాతం నిధులు కేటాయించినట్లు చెప్పారు. వరికి బోనస్ ఇస్తామని చెప్పి దానిని విజయవంతంగా అమలు చేశామన్నారు. సాగు చేసే రైతులకు నిజమైన భరోసా ఇవ్వాలనే ఉద్దేశంతో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా వంటి పథకాలను ప్రారంభించామన్నారు. గత ప్రభుత్వం హయాంలో అస్తవ్యస్తంగా మారిన వ్యవసాయ రంగాన్ని తిరిగి గాడిలో పెట్టేందుకు కృషి చేస్తున్నామన్నారు. రైతును రాజు చేసేందుకు తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందన్నారు. ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను జీర్ణించుకోలేని ప్రతిపక్షాలు అసత్య ఆరోపణలు చేస్తున్నాయని విమర్శించారు.

రైతు భరోసా అర్హులందరికీ అందించకపోవడం దారుణం

కేంద్ర మంత్రి బండి సంజయ్

హైదరాబాద్ ; రాష్ట్రంలో రైతు భరోసా, ఆత్మీయ భరోసా, ఇళ్లు, రేషన్ కార్డులను అర్హులందరికీ అందించకపోవడం దారుణమని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అర్హులైన 70లక్షల మంది రైతులుంటే.. ఇప్పటివరకు 65 లక్షల మంది రైతుల ఖాతాల్లో డబ్బు జమ చేయలేదని చెప్పారు. 10 లక్షల మంది వ్యవసాయ కూలీలుంటే నేటికీ 9 లక్షల 80 వేల మంది రైతుల ఖాతాల్లో డబ్బులు ఎందుకు వేయడంలేదని ప్రశ్నించారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సంజయ్ లేఖ రాశారు."40 లక్షల కొత్త రేషన్ కార్డులిస్తామని 42,267 మందిని మాత్రమే గుర్తించడం హాస్యాస్పదంగా ఉంది. రాష్ట్రవ్యాప్తంగా 30 లక్షల కుటుంబాలు అర్హులైనప్పటికీ, నేటికీ ఒక్కరంటే ఒక్కరికి కూడా ఇంటిని నిర్మించకపోవడం సిగ్గు చేటు. ఇళ్ల నిర్మాణం కోసం రాష్ట్ర బడ్జెట్‌లో రూ.7 వేల కోట్లకుపైగా కేటాయింపులు చేసినా.. నయాపైసా ఖర్చు చేయకపోవడం దారుణం. ముఖ్యమంత్రే ఇచ్చిన హామీలనే అమలు చేయలేకపోతే.. మీ నేతృత్వంలో పనిచేసే అధికారులు ఏ విధంగా జవాబుదారీతనంతో పనిచేయగలరు?. ఆరు గ్యారంటీలను అమలు చేయడంలో రాష్ట్ర సర్కార్ విఫలమైంది. ఇకనైనా అర్హులకు రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇళ్లను అందించాలి" అని లేఖలో బండి సంజయ్ డిమాండ్ చేశారు.

మోగిన నగారా!

-మొదటిపేజీ తరువాయి

ప్రకటించింది. ఫిబ్రవరి 3న ఎన్నికల నిర్వహణకు సంబంధించి నోటిఫికేషన్ జారీ చేయనున్నట్లు చెప్పింది. ఫిబ్రవరి 3 నుంచి 10 వరకూ నామినేషన్ల స్వీకరించనున్నట్లు వెల్లడించింది. ఫిబ్రవరి 11న స్క్రూటినీ నిర్వహించనున్నట్లు తెలిపింది. నామినేషన్ ఉపసంహరణకు ఫిబ్రవరి 13 చివరి తేదీ అని పేర్కొంది. కాగా, ఫిబ్రవరి 27న పోలింగ్ నిర్వహించి మార్చి 3న ఫలితాలు వెల్లడించనున్నట్లు ప్రకటన జారీ చేసింది. కరీంనగర్, మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్ గ్రాడ్యుయేట్, టీచర్స్ ఎన్నికల కోసం షెడ్యూల్ విడుదల చేశారు. వరంగల్, ఖమ్మం, నల్గొండ టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల కోసం షెడ్యూల్ రిలీజ్ అయ్యింది. కాగా, ఖాళీ కానున్న ఈ మూడు స్థానాలకు ప్రస్తుతం జీవన్ రెడ్డి, కూర రఘోత్తమ్ రెడ్డి, అలుగుబెల్లి నర్సిరెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఇక, ఆంధ్రప్రదేశ్ విషయానికి వస్తే రెండు పట్టభద్రుల, ఒక ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నియోజకవర్గాలకు షెడ్యూల్ విడుదల అయ్యింది. ఫిబ్రవరి 27న ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ నిర్వహించనున్నట్లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రకటించింది. ఈ మేరకు ఫిబ్రవరి 3న నోటిఫికేషన్ జారీ చేయనున్నట్లు తెలిపింది. ఫిబ్రవరి 27న ఎన్నికలు నిర్వహించి మార్చి 3న ఓట్ల లెక్కింపు చేయనున్నట్లు ఎన్నికల సంఘం వెల్లడించింది. నోటిఫికేషన్ విడుదలైన తక్షణమే ఎన్నికలు జరగనున్న జిల్లాల్లో ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులోకి వస్తుందని ఎలెక్షన్ కమిషన్ ప్రకటన జారీ చేసింది. కాగా, ఏపీలో ఉమ్మడి ఉభయ గోదావరి, కృష్ణా– గుంటూరు పట్టభద్రుల నియోజకవర్గాలకు, శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం టీచర్స్ స్థానానికి పోలింగ్ జరగనుంది.

ఎల్లారెడ్డి పేట మండలంలో ఘనంగా మాఘ అమావాస్య వేడుకలు

భక్తులతో కిటకిటలాడిన ఆలయాలు

షణ్ముఖ వెలుగు ఎల్లారెడ్డి పేట మండల ప్రతినిధి జనవరి 29 మండలంలోని పలు గ్రామాల్లో మాఘ అమావాస్య వేడుకలను ప్రజలు భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. ఈ సందర్భంగా మండలం లోని ఎల్లారెడ్డి పేట శ్రీ లక్ష్మీ కేశవ పెరుమాళ్ స్వామి ఆలయంతో పాటు రాచర్ల గొల్లపల్లి గాలం గుట్ట శ్రీ ఆంజనేయ స్వామి ఆలయం అక్క పల్లి శ్రీ బుగ్గ రాజా రాజేశ్వర స్వామి ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి ఎల్లారెడ్డి పేటలోని శ్రీ లక్ష్మీ కేశవ పెరుమళ్ళ స్వామి ఆలయంలో అనువంశిక దేవాలయ అర్చకులు త్రివిక్రమ రామాచార్యులు, మాధవా చార్యులు, విష్ణు చార్యులు కేశవ చార్యులు, విజయ్ చార్యులు,అష్టభుజ కేశవ స్వామి వారికి విశ్వక్ సేన ఆరాధన ,లక్ష్మీ గౌరీ పూజ, విష్ణు సహస్రనామాలు, పుణ్య వచనం, బ్రహ్మ కలశ పూజ, స్వామికి అభిషేకం అంకురార్పణ , అష్ట భుజ కేశవ స్వామి వారికి ప్రత్యేక పూజలు కన్నుల పండుగగా నిర్వహించారు. ఈ వేడుకల్లో ఆలయ కమిటీ చైర్మన్ పారిపెల్లి రామ్ రెడ్డి, కమిటీ ఉపాధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, కమిటీ ప్రతినిధులు గంప నరేష్ మేగి నరసయ్య,శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాలస్వామి ఆలయ కమిటీ మాజీ చైర్మన్ నంది కిషన్ బిజెపి మండల ప్రధాన కార్యదర్శి సందు పట్ల లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు. అక్కపల్లి బుగ్గ రామలింగేశ్వర స్వామి ఆలయంలో జాతర ఘనంగా జరిగింది. అటవీ ప్రాంతంలో వెలిసిన పూరతన శ్రీ బుగ్గ రాజ రాజేశ్వరస్వామి ఆలయంలో మాఘ అమావాస్య ప్రత్యేక పూజల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఉదయం నుంచి భక్తులు ఆలయ ప్రాంగణంలోని నూతనంగా నిర్మించిన కోనేరులో స్నానాలు ఆచరించి అధిక సంఖ్యలో భక్తులు బుగ్గ రాజరాజేశ్వర స్వామిని,ఆంజనేయ స్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా జాతరలో పాల్గొన్న భక్తకోటికి అన్న ప్రసాదం వితరణ పెద్ద ఎత్తున చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన పూజారి బుగ్గ వాసు శర్మ , స్వామివారికి అభిషేకము,అర్చన, ప్రత్యేక పూజలు నిర్వహించారు .ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గోగూరి ప్రదీప్ రెడ్డి , చందర్ రావు , భూమిరెడ్డి , పో రెడ్డి శ్రీనివాస్ రెడ్డి , కోప్పుల రవింధర్ రెడ్డి, శంకర్ యాదవ్, జంకే లచ్చిరెడ్డి , భక్తులు, తదితరులు పాల్గొన్నారు. అలాగే గొల్లపల్లి లోనిగాలంగుట్ట శ్రీ భక్త ఆంజనేయ స్వామి ఆలయంలో అధిక సంఖ్యలో భక్తులు స్వామి వారిని దర్శించుకున్నారు. మాఘ అమావాస్య ను పురస్కరించుకొని

నిర్వహించిన జాతరలో గ్రామ ప్రజలు ప్రజా ప్రతినిధులు భక్తులు పరిసర గ్రామాల ప్రజలు అధికంగా తరలి వచ్చారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి పేట సత్సంగ సదనము అధ్యక్షులు బ్రహ్మచారి లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో గుట్టపై సత్సంగం నిర్వహించారు . హరే రామ హరే రామ రామ హరే హరే,హరే కృష్ణ హరే కృష్ణ కృష్ణ కృష్ణ హరే హరే నామంతో అక్కడి గుట్ట ప్రాంతం రామనామ స్మరణతో మారుమోగింది.

లాలా గూడ కరెంటు ఏఈ కిష్టయ్య ఎస్ ఇ డిఇ ల వింత శైలి

బిల్లులో కట్టిన వారికి కూడా కరెంట్ కట్ చేస్తారంట

బిల్లులు పెండింగ్ లేకున్నా కరెంటు కట్ చేయడం పైసాచికత్వమా.?

విద్యుత్ శాఖ నియమ నిబంధనలను తుంగలో తొక్కుతూ ప్రజలను వేధిస్తున్న వైనం

ఏఈ కిష్టయ్య సబ్ ఇంజనీర్ మల్లారెడ్డి తీరుపై ప్రజల ఆగ్రహం

ప్రజలు ఫోన్ చేస్తే మీటింగ్ అంటూ ఏడిఈ, డిఈ ఫోన్ ఎత్తని వైనం

ఎడిఈ, డిఈ బాధ్యతారాహిత్యం తోనే రెచ్చిపోతున్న కిందిస్థాయి అధికారులు, సిబ్బంది

కాంగ్రెస్ ప్రభుత్వానికి చెడ్డ పేరు తెస్తున్న విద్యుత్ శాఖ అధికారులు

షణ్ముఖ వెలుగు స్టేట్ బ్యూరో రాము అల్లాడి హైదరాబాదు జనవరి 29: తార్నాక విద్యుత్ శాఖ అధికారులు ప్రజలపై తమ ప్రతాపాన్ని చూపిస్తున్నారు. డెవలప్మెంట్ చార్జెస్, ఓవర్ లోడ్ చార్జెస్ అంటూ ఏదో ఒక రకంగా ప్రజల నుండి ఇష్టారాజ్యంగా విద్యుత్ శాఖ బిల్లులను వసూలు చేస్తుంది ఇలా ఎక్స్ ట్రా బిల్లు అంటూ అర్థం కాని పేర్లతో ప్రజల నుండి దండుకుంటున్నారన్న ఆరోపణలు జోరుగా ఉన్నాయి. బిల్లు కట్టినా, కట్టకున్నా అందరికీ ఒకే పద్ధతి ఉంటుందని వ్యవహరించడం విస్మయాన్ని కలిగిస్తోంది. మేము ఏది చెపితే అదే విద్యుత్ శాఖ రూల్స్ అంటూ వ్యవహరిస్తూ వినియోగదారులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తార్నాక లోని బల్లాడ్ అపార్ట్మెంట్ మెయింటెనెన్స్ కామన్ మీటర్ బిల్లు కట్టలేదని ఏకంగా అపార్ట్మెంట్ మొత్తానికే విద్యుత్ సరఫరా బంద్ చేయడం విడ్డూరంగా మారింది. ఎన్నిసార్లు ఫోన్ చేసినా ఏఈ కిష్టయ్య ఇష్ట రాజ్యాంగ మాట్లాడుతున్నారని అపార్ట్మెంట్ లో ఎవరు కట్టకున్నా మొత్తం అపార్ట్మెంట్ కె కరెంటు సరఫరా బంద్ చేశారు. మరి అందులో ఉన్న ఇండిపెండెంట్ ప్లాట్లకు బిల్లు కట్టిన కూడా కరెంట్ కట్ చేసినారు. బుధవారం మధ్యాహ్నం దాదాపు 12 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు అపార్ట్మెంట్ కు పూర్తిగా విద్యుత్ సరఫరా బంద్ చేయడంతో బిల్లు కట్టిన ఇండిపెండెంట్ ప్లాట్ల ఓనర్లు ఏఈ కిష్టయ్య కు ఫోన్ చేస్తే అపార్ట్మెంట్ లో కామన్ మీటర్ బిల్లు కట్టలేదని కొంతమంది కట్టలేదని అందుకోసమే కట్ చేశామని తెలపడం విడ్డూరంగా మారింది. ఒక్కరు, ఇద్దరు బిల్ కట్టకుంటే అపార్ట్మెంట్ మొత్తానికి విద్యుత్ కట్ చేశామని బాధ్యతారాహిత్యంగా ఏఈ కిష్టయ్య, ఏడిఈ వ్యవహరించడం ఏమిటని ఎవరో కట్టకుంటే కట్టిన వాళ్ళను కూడా ఇబ్బంది పెట్టాలని విద్యుత్ శాఖ నియమనిబంధనలో ఉందా.? మరి ఉంటే దానిని ఏఈ లిఖితపూర్వకంగా ఇవ్వాలి కదా.. ఇస్తారా.. ఈ తతంగమంతా ఏడిఈ, డిఈ కి తెలిసే జరుగుతుందా.? లేకుంటే ఉన్నత అధికారుల నిర్లక్ష్యంతోనే కిందిస్థాయి అధికారులు ఇలా వినియోగదారులపై రెచ్చిపోతున్నారా అని స్థానికులు అపార్ట్ మెంట్ వాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నియమ నిబంధనలు మాట్లాడే ఏఈ ఏ నిబంధనల అక్రమ అపార్ట్మెంట్ లకు, అక్రమ అంతస్తుల కు జిహెచ్ఎంసి పర్మిషన్ లేకుండా ట్రాన్స్ఫార్మర్ లు, విద్యుత్ మీటర్లు ఎలా ఇస్తున్నారని ఎంత స్థాయిలో లంచాలు తీసుకుంటున్నారో బహిరంగంగా చెప్పాలంటూ

ప్రజలు ప్రశ్నిస్తున్నారు. అనుమతులు లేని అపార్ట్మెంట్ లకు లాలా గూడ విద్యుత్ శాఖ అధికారులు మీటర్లు, ట్రాన్స్ ఫార్మర్ లు ఇవ్వలేదా.? ఇస్తే ఏ ప్రాతిపాదికన ఇచ్చారో దాని వెనుక విద్యుత్ శాఖ నియమ నిబంధనలు ఉన్నాయా.? అంటూ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఏది ఏమైనా విద్యుత్ శాఖ అధికారుల వ్యవహారంతో ప్రజల్లో కాంగ్రెస్ ప్రభుత్వం పై వ్యతిరేకత పెరుగుతుందని గతంలో కూడా బిఆర్ఎస్ ప్రభుత్వ సమయంలో కూడా విద్యుత్ శాఖ అధికారులు ఇష్టారాజ్యంగా వ్యవహరించడంతో ప్రభుత్వానికి ఎసరు పడింది. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో కూడా విద్యుత్ శాఖ అధికారులు విద్యుత్ శాఖ నియమ నిబంధనలు బేఖాతరు చేస్తూ ప్రజలను వేధిస్తున్నారు. దీనితో కాంగ్రెస్ ప్రభుత్వానికి కూడా ప్రజల నుండి వ్యతిరేకత తప్పదని ప్రజలు హెచ్చరిస్తున్నారు.

త్వరలోనే పంచాయతీ ఎన్నికలు

-మొదటిపేజీ తరువాయి

తీసుకోవాలని భావిస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా కోటి 16 లక్షల 14 వేల 349 నివాసాల్లో కుల గణన సర్వే చేశారు. నవంబరు 9 నుంచి సుమారు 87వేల మంది 76 ప్రశ్నలతో రాష్ట్రవ్యాప్తంగా ఇంటింటి సామాజిక, ఆర్థిక, రాజకీయ, విద్య, ఉపాధి, కుల గణన సర్వేను నిర్వహించారు.

బీసీ రిజర్వేషన్లు ఖరారు!

రాష్ట్ర ప్రణాళిక విభాగం చేపట్టిన సమగ్ర సర్వేలో తేలిన గణాంకాలను విశ్లేషించిన డెడికేటెడ్ కమిషన్ స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లపై నివేదిక సిద్ధం చేసింది. రాష్ట్రంలో బీసీలు సుమారు 55 శాతం ఉన్నట్లుగా సర్వేలో తేలినట్లు సమాచారం. పంచాయతీ ఎన్నికలపై ఇవాళ సీఎం రేవంత్ రెడ్డి నిర్వహించిన సమీక్షలో అధికారులు వివరాలు తెలిపారు. రాష్ట్రంలో చేపట్టిన సమగ్ర ఇంటింటి సర్వే దేశవ్యాప్తంగా అందరి దృష్టిని ఆకర్షించిందని ముఖ్యమంత్రి అన్నారు.

కులగణనపై జాతీయ స్థాయిలో ప్రశంసలు

సామాజిక సాధికారతతో పాటు ఈ సర్వే భవిష్యత్తులో బీసీ,

ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, బలహీన వర్గాలందరి అభ్యున్నతికి ఉపయోగపడుతుందన్నారు. సర్వే విజయవంతంగా నిర్వహించారని అధికారులను సీఎం రేవంత్ రెడ్డి అభినందించారు. ప్రభుత్వం నిర్వహించిన సమగ్ర కులసర్వేపై జాతీయ స్థాయిలో ప్రశంసలు వస్తున్నాయని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు.

ఇచ్చిన మాట ప్రకారమే

ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం ఈ కుల గణన సర్వేను చేపట్టి తమ చిత్తశుద్ధిని చాటుకుందని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. ఇంటిగ్రేటేడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్?లో నిర్వహించిన సమావేశంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు దామోదర్ రాజనర్సింహ, ఉత్తమ్ కుమార్ రెడ్డి, సీతక్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారులు కే.కేశవరావు, మాజీ మంత్రి జానారెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, వివిధ విభాగాల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

కోటి 16 లక్షల నివాసాల్లో సర్వే

రాష్ట్రవ్యాప్తంగా సుమారు కోటి 16 లక్షల నివాసాల్లో సర్వే చేశారు. కుటుంబ సభ్యుల వారీగా విద్య, ఉద్యోగం, ఉపాధి, వ్యాపారం, వార్షికాదాయం, భూములు, ఇళ్లు, ఇతర స్థిర, చరాస్తులు, పొందిన రిజర్వేషన్ ప్రయోజనాలు సంక్షేమ పథకాల లబ్ధి, తీసుకున్న రుణాలు తదితర వివరాలు సేకరించారు. స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లు ఖరారు చేసేందుకు ప్రభుత్వం నియమించిన డెడికేటెడ్ కమిషన్ ఈ గణాంకాలను వినియోగించుకోనుంది.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT NO.51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN: 523225. Mobile: 9494177939, RNI: APTEL 16448. e-mail: rkreport9@gmail.com. E-Paper: shanmukhavelugu.com